# రైతు వేదికల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా

- నీటిని తక్కువగా తీసుకునే ఆరుతడి పంటల విత్తన మేళా.
- ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.






ఖానాపురం, జూలై 27 (వుదయం ప్రతినిధి):రైతు వేదికల ద్వారా రైతులకు నాణ్యమైన ఆరుతడి పంటల విత్తనాలను సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల రైతులకు తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఆరుతడి పంటల విత్తన మేళా కార్యక్రమును వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసి వైస్ చైర్మన్ పాల్గొని విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు రైతులు ఈ వానకాలం సీజన్లో ఎల్నినో ప్రభావశీ వల్ల వర్షాభావ పరిస్థితులను రైతులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలుపుతూ, రైతులు నష్టపోకుండా ఉండే విధంగా ఆరుతడి పంటలను రైతులు ఎంచుకొని ఆరుతాడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని మండల రైతులకు తెలుపుతూ, వరి పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో తక్కువ కాలవ్యవధిలో పండేటటువంటి చిరుధాన్యాలు, నూనె గింజలు, పప్పు దినుసులు పండించే విధంగా రైతులు ముందుకు వెళ్లాలని తెలుపుతూ, రైతులకు కావలసిన ఆరుతడి పంటల విత్తనాలను డీలర్లు ఆయా రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన స్టాల్లలో రైతులకు కావలసిన ఆరితడి పంటలకు తక్కువ నీటితో పండే వివిధ రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డివిజన్ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి, సొసైటీ చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, ఉద్యానవన శాఖ అధికారి తరుణ్, సొసైటీ పర్సన్స్ భాషబోయిన రవి, దేవినేని వేణుగోపాల్ రావు, జటంగి నాగరాజు, డీలర్ వార్డు సభ్యుడు శాఖమూరి ముఖేష్ చౌదరి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆశాదీప్, అంకుశలి, వినోద్, మహేందర్, రైతులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, విత్తన డీలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఒంటేరు రవీందర్‌కు ఘన నివాళి!

హనుమకొండ టౌన్, జూలై 27 (వుదయం ప్రతినిధి) : ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన కాకతీయ విశ్వవిద్యాలయ అధ్యాపకుడు డాక్టర్ ఓ. రవీందర్‌కు సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా నివాళులర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో డాక్టర్ ఓ. రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, డాక్టర్ ఓ. రవీందర్ అంకితభావం కలిగిన అధ్యాపకుడిగా, సహృదయ వ్యక్తిగా అందరి అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. విద్యార్థుల అభ్యున్నతితో పాటు అధ్యాపకుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం విశ్వవిద్యాలయానికి, అధ్యాపక లోకానికి తీరని లోటని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, ఈసీ మెంబర్ డాక్టర్ చిర్రా రాజు , సహాయక రిజిస్టర్ శ్రీలత, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ ఓ. రవీందర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని గ్రామ దేవతకు పూజలు

గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో.





ఖానాపురం, జులై 27 (వుదయం ప్రతినిధి):నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకొని తిరిగి మరల నియోజకవర్గ ప్రజలకు తమ అమూల్యమైన సేవలను అందించే విధంగా భగవంతుని ఆశీర్వాదం ఉండాలని మంగళవారిపేట, మనుబోతులగడ్డ, ధర్మారావుపేట గ్రామ దేవత (బొడ్రాయి), హనుమాన్ ఆలయంలో, శివరామ క్షేత్రం ఆలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు నాయకులు మహిళలు కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ గొంది సుజాతనాగేశ్వర్ రావు, ఉప సర్పంచ్ భాషబోయిన రాజుయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మాద్రాజు వెంకన్న, మాజీ సర్పంచ్లు లావుడియా రమేష్, వల్లే సోమయ్య, మాజీ ఉప సర్పంచ్ గబ్బెట ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తేజవత్ బాలునాయక్, సీనియర్ నాయకులు ఆబోతు అశోక్, మారబోయిన రాములు, కత్తల సంపత్ రావు, నాగుల్ మీరా, వార్డు సభ్యుడు గొంది నరసయ్య, నాయకులు తొట్ల వెంకన్న, తాళ్లపల్లి కమలాకర్, మక్కా వెంకన్న తోపాటు గ్రామస్తులు రైతులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

-రూ.5 కోట్ల7 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



తొర్రూరు, జూలై 27, (వుదయం ప్రతినిధి):కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు,గుడిబండ తండ, వెలకట్ట,పెద్ద మంగ్య తండా, వెంకటాపురం,అమర్ సింగ్ తండా,దుబ్బ తండ, చీకటియపాలెం,ఫతేపురం, పోలేపల్లి,ఎస్వికె తండా, గుర్తురు,ఖానాపురం,హచ్చు తండా, కొమ్మనపల్లి తండా గ్రామాలలో సుమారు రూ.5 కోట్ల 7 లక్షల నిధులతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, స్వయం సహాయక సంఘ భవన నిర్మాణం పనులకు సోమవారం ఆయా శాఖల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయన్నారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు,అధికారుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు ఏర్పాటు చేసి పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాలు ప్రజా ప్రభుత్వంలో అందుతున్నట్లు తెలిపారు. పేదలకు సన్న బియ్యం అందించి వారి కడుపు నింపుతున్నామని తెలిపారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులు సైతం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూణం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి,పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,కాంగ్రెస్ నాయకులు జాటోత్ హమ్యా నాయక్,డాక్టర్ పి. సోమేశ్వరరావు,గంజి విజయపాల్ రెడ్డి,చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,మేకల కుమార్, వెంకన్న యాదవ్,చెవిటి సదాకర్,మహబూబ్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,విక్రమ్ రెడ్డి,పింగిలి ఉష,రవి నాయక్, మిత్తింటి హరీష్, వెంకటాచారి,బిక్షం గౌడ్, దేవేందర్ రాజు,ప్రవీణ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు శ్రీనివాసరావు,రమేష్,సాయి కిరణ్, నరేష్, సర్పంచ్ లు బంగారు రమేష్, అభిరామ్, బందు శ్రీనివాస్, జాటోత్ రాం లాల్,విజయ రవి, గంగా నరేష్,విజయ లింబ, కృష్ణమూర్తి,మాధవరెడ్డి,పి.కళావతి,బానోత్ సాగర్, కవిత బాలకృష్ణ,ఎండి.మహిపాషా, బానోత్ బిక్షపతి, బానోత్ శ్రీను నాయక్,వార్డు సభ్యులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహంపై పూలమాల వేసిన మాజీ ఎంపీపీ వేములపల్లి



ఖానాపురం, జూలై 27 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన మర్రి కమలమ్మ(65) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు,మైనార్టీ మండల అధ్యక్షుడు అజహర్, సీనియర్ నాయకులు మర్రి రామస్వామి, బోడ పూలునాయక్, వార్డు సభ్యులు ఈలపొంగు కొమరమ్మ,, గుండ్లపల్లి మంజుల,గుండ్లపెల్లి విజయ్, నాయకులు పీసరీ వెంకన్న, మర్రి రమేష్, వడ్డే రాజశేఖర్, తూనం రమేష్, మర్రి శ్రావణ్, మర్రి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ నూతన భవన నిర్మాణ కమిటీ ఏర్పాటు

హనుమకొండ టౌన్ జూలై 27 (వుదయం ప్రతినిధి) : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ నిర్మాణాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. ఈ కమిటీ జాబితాను ఆవోదం కోసం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు అధికారికంగా సమర్పించినట్లు పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం నుండి అనుమతి రాగానే నిర్మాణ పనులను వేగవంతం చేస్తామన్నారు.?సలహాదారులు పొన్నం ప్రభాకర్ (మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే), వేం నరేందర్ రెడ్డి (రాజ్యసభ సభ్యులు)?చైర్మన్ నాయిని రాజేందర్ రెడ్డి (వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే)?కన్వీనర్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి (హనుమకొండ డీసీసీ అధ్యక్షులు) ?ప్రభుత్వ సమన్వయకర్త ఇ.వి. శ్రీనివాస్ రావు, ?ఈ కమిటీలో ముఖ్య సభ్యులుగా టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, కె.ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, హుజూరాబాద్ ఇన్‌చార్జ్ వొడితెల ప్రణవ్‌లు ఉన్నారు.?వీరితో పాటు జిల్లాలోని వివిధ మండలాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులతో కలిపి మొత్తం 60 మందితో జంబో కమిటీని రూపకల్పన చేశామని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. అందరి సమన్వయంతో హనుమకొండలో పార్టీకి అద్భుతమైన భవనాన్ని నిర్మిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# సొసైటీ పర్సన్ తల్లి మృతి

**మృతదేహంపై పూలమాల వేసిన ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి.**

ఖానాపురం, జులై 27 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన సొసైటీ పర్సన్ మర్రి ప్రభాకర్ తల్లి మర్రి కమలమ్మ (65) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, ఆత్మ డివిజన్ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి, సొసైటీ చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్, సొసైటీ పర్సన్స్ లింగిడి వెంకటేశ్వర్లు, దేవినేని వేణుగోపాల్ రావు, జటంగి నాగరాజు, బలుగు లక్ష్మణ్. వార్డు సభ్యులు శాఖమూరి ముఖేష్ చౌదరి, చలిగంటి మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్ రావు, నాయకులు కందుల సాంబయ్య, రెడ్డి నాగార్జునరెడ్డి, శ్యామ రవి, చెడిపాక యాకయ్య, స్వామి, మర్రి రాజాలు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు!

**సమాచారం ఇస్తే రూ. 50,000 బహుమతి: డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య**



హనుమకొండ, జులై 27 (వుదయం ప్రతినిధి) : లింగ వివక్షత మరియు అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ౹ాజఊచీణ అడ్వైసరీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

రూ. 50,000 బహుమతి: జిల్లాలో ఎక్కడైనా మొబైల్ స్కానింగ్ మిషన్ల ద్వారా గానీ, రహస్యంగా గానీ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు ఖచ్చితమైన సమాచారం అందించిన వారికి కలెక్టర్ నిర్ణయం మేరకు రూ. 50,000 ప్రోత్సాహకం అందించబడుతుంది. సమాచారం తెలిపేందుకు 6300030940 నంబరును సంప్రదించాలి. కఠిన పర్యవేక్షణ: గతంలో అనుమతి లేకుండా నడుస్తున్న 3 స్కానింగ్ మిషన్లను సీజ్ చేశామని, ఇకపై కూడా స్కానింగ్ సెంటర్ల పర్యవేక్షణ, డెకాయ్ (రహస్య) ఆపరేషన్లను ముమ్మరం చేస్తామని తెలిపారు.

ఆడపిల్లల నిష్పత్తి పెంపు: జిల్లాలో తగ్గుతున్న ఆడపిల్లల నిష్పత్తిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇప్పటికే ఒకటి లేదా ఇద్దరు ఆడపిల్లలు ఉన్న కుటుంబాలపై క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. చట్టవిరుద్ధ అబార్షన్లు నేరం: మీూ చట్టం ప్రకారం అనుమతి పొందిన ఆసుపత్రులలో ప్రత్యేక పరిస్థితుల్లోనే గర్భ విచ్ఛిత్తికి అవకాశముందని, ఆడపిల్ల అని తెలిసి అబార్షన్ చేయించుకోవడం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. నాటు వైద్యులు, అర్హత లేని వారి వద్దకు వెళ్ళి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.

ఈ సమావేశంలో +వీఎ గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మి, పరకాల జుఙ సూపరింటెండెంట్ డాక్టర్ వంశీ కృష్ణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజిత, గైనకాలజిస్టులు డాక్టర్ కవిత, డాక్టర్ రూబీనా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు లత, రాజు, శారద, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్ సౌత్ కెనాల్ నుండి నీటిని విడుదల.



ధర్మసాగర్ జులై 27 (వుదయం ప్రతినిధి )ఈరోజు ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, దేవాదుల నీటి ద్వారా వరి పంటను వేసుకోవడం కంటే ఆరుతడి పంటను రైతులు వేసుకోవడం మేలని అన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద తొమ్మిది మోటార్లను ఎత్తివేసి నీటిని విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి- ఏలియా మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో అనిల్ కుమార్, తహసిల్దార్, గుర్రం ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెసర రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని శివునికి పాదాభిషేకం చేసిన ఉద్యమకారులు



చెన్నారావుపేట జూలై 27. ( వుదయం న్యూస్ ప్రతినిధి)చెన్నారావుపేట మండల కేంద్రంలో నాయకులు మాదన్నపేట చెరువు కట్టపై వెలిసిన రామలింగేశ్వర స్వామిని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు

నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మహా దేవదేవునికి పాలాభిషేకం చేసి పూజలు చేశారు

ఈ కార్యక్రమంలో కౌడగాని రాజీర్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.

కందికట్ల జయ రాష్ట్ర కార్యదర్శి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు.

ఆంగోత్ వీరా సింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. మల్లాడి వీరారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు. బానోతు గణేష్ వరంగల్ జిల్లా కార్యదర్శి.. బండి కొమురయ్య నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సీనియర్ ఉద్యమకారుడు.

మాదాసి శ్రీనివాస్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు. మాదాసి శ్రీనివాస్ . వంటల మల్లక్క మహిళా జిల్లా అధ్యక్షురాలు. దోనాల రవికుమార్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్. మురళీధర్ రెడ్డి నర్సంపేట మండల అధ్యక్షులు

# డీసీసీ ఎస్సి సెల్ విభాగం వరంగల్ జిల్లా వైస్ ఛైర్మెన్ గా మాదారపు చరణ్ కుమార్

చెన్నారావుపేట జూలై 27 (వుదయం న్యూస్ ప్రతినిధి) చెన్నారావుపేట మండలండిసిసి ఎస్సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ గా మాధారపు చరణ్ కుమార్ ని ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ నియమిచినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా డీసీసీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ ఛైర్మెన్ గా లింగగిరి గ్రామం చెన్నారావుపేట మండలానికి చెందిన మాదారపు చరణ్ కుమార్ దొంతి మాధవరెడ్డి గారి ఆశీస్సులతో ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ ప్రకటించారు నా మీద నమ్మకం తో నన్ను జిల్లా కమిటీకి సిఫార్స్ చేసిన మండల అధ్యక్షులు సిద్దన రమేష్ మాజీ ఎంపిపి



కేతిడి వీరారెడ్డి పీఏసీఎస్ ఛైర్మెన్ లు భూక్యా గోపాల్ నాయక్ మొగిలి వెంకట్ రెడ్డిలకు మండల కమిటీ నాయకులు మంద యాకయ్య గౌడ్ తప్పెట రమేష్ బండి హరీష్ గ్రామ కమిటీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# యువ నాయకుని మర్యాదపూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు.



ఖానాపురం, జులై 27 (వుదయం ప్రతినిధి):నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డిని యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన శాలువా కప్పి పూల బొకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వోడెం ఎల్లాగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాలివాన సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎలాగందుల రాజు, కొత్తూరు సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్, నాయకులు భూక్యా అనిల్ రాథోడ్, మీసం రవీందర్, గాడుదుల జగ్గయ్య, నజీర్, అక్రమ్, సేవ్య తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక ఎమ్మెల్సీ వసంత కుమార్ ను కలిసిన రాజభద్రయ్య

హసన్ పర్తి జూలై27 (వుదయం ప్రతినిధి): కేటీపీసీసీ(కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ) వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ వసంత కుమార్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య సోమవారం బెంగళూర్ లోని వసంత కుమార్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య తనకు తెలంగాణలో రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చుటకు సహకరించగలరని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజ భద్రయ్య తాను గత 34 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నే ఉంటూ, ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానని ఖర్గే కు వివరించారు. కాంగ్రెస్ పార్టీ కోసం



కష్టపడిన ప్రతి సీనియర్ నాయకులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని రాజభద్రయ్యకు వసంత కుమార్ తెలిపారు. ఎమ్మెల్సీ వసంత కుమార్ ను కలిసిన వారిలో టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ ఛైర్మన్ బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ నాయకులు పల్లకొండ మహేశ్వరీ, గడ్డం గోపాల్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, మంచాల దామోదర్, కోడం విష్ణు తదితరులు ఉన్నారు.

# గ్రేటర్ వరంగల్ 'టీఆర్ఎస్' జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు



వరంగల్ టౌన్, జూలై 27 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ సంస్థాగత విస్తరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు, లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు నియామకమయ్యారు. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు అధిష్ఠానం సోమవారం రోజున నియామక పత్రాన్ని విడుదల చేసింది.?ఈ బాధ్యత ద్వారా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 66 డివిజన్లతో పాటు వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలను వెంకటేశ్వర్ రావు పర్యవేక్షించనున్నారు. ఆయన నియామకం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రేటర్ వరంగల్‌లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తానని, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఔేజ) ఎన్నికల్లో అత్యధిక డివిజన్లు గెలుచుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో టీఆర్ఎస్‌ను బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో పనిచేస్తానని వెల్లడించారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు.

- 20 లీటర్ల గుడుంబా ధ్వంసం కేసు నమోదు.
- స్థానిక ఎస్ఐ రామ్మోహన్.

ఖానాపురం, జూలై 27 (వుదయం ప్రతినిధి):మండలంలోని నాజీతండ గ్రామపంచాయతీ పరిధిలోని గుడుంబా స్థావరాలపై స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి తేజావత్ కౌసల్య ఇంట్లో నిల్వ ఉన్న 20 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. పెట్రోల్ బంకు సమీపంలో వాహనాల తలకీలు నిర్వహిస్తున్న క్రమంలో నర్సంపేట కు చెందిన మురళి అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 9 అడుగుల టేకు కలపను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలుపుతూ, ఇట్టి కలప విలువ సుమారు 18వేలు ఉంటుందని ఎస్ఐ తెలుపుతూ, తదుపరి



చర్యల కోసం టేకు కలపను అటవీ శాఖ అధికారులకు పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని గుడుంబాను తయారు చేసిన, గుడుంబాను అమ్మిన, అక్రమ కలప రవాణాగాని, గంజాయి, పేకాటలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుతూ ఉపాధి హామీ కూలి మృతి

**పనులు చేస్తుండగా కుప్పకూలి వ్యక్తి మృతి**

నిజాంసాగర్ జూలై 27(వుదయం ప్రతినిధి) : ఉపాధి హామీ పనుల్లో భాగంగా మొక్కలు నాటుతూ ఉపాధి హామీ కూలి అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ ఘటన నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన



వివరాల ప్రకారం మండలంలోని మాగి గ్రామానికి చెందిన మామిళ్ల భద్రయ్య (64) మొక్కలు నాటే పనుల్లో పాల్గొంటుండగా ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలిపోయాడు.
దీన్ని గమనించిన తోటి కూలీలు వెంటనే స్పందించి భద్రయ్యను హుటాహుటిన ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. అయితే, పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.
భద్రయ్య ఆకస్మిక మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి

# ధర్మసాగర్ ఎస్సీ కాలనీ లో హెల్త్ క్యాంప్.



ధర్మసాగర్ జులై 27 ( వుదయం ప్రతినిధి )ఈరోజు ధర్మసాగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ధర్మసాగర్ పిహెచ్ సి డాక్టర్ రాజ్ కుమార్ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ను నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో 68 మంది ఓపి పేషంట్లని చూడడం అయినది. దీనిలో జ్వరాలు, సరిది, దగ్గు , ఒళ్ళ నొప్పులు, బిపి షుగర్ పేషంట్లను పరిశీలించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సులోచన, మేల్ అసిస్టెంట్లు, సత్య ప్రకాష్, కరుణాకర్,
ఏఎన్ఎం ప్రశాంతి, అరుణ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం-తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం



పర్వతగిరి , జులై 27 ( వుదయం ప్రతినిధి ):
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో బస్ స్టాండ్ ఆవరణలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు గరుగు రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ముదురకోల నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కేకే కమిటీ ఆగస్టు 15 తారీకు లోపు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో స్వరాష్ట్రం కోసం ఎలా అయితే ఉద్యమాలు చేశామో వంట వార్పు రాస్తారోకోలు బందులు లాంటి కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్లకోండ రమేష్,అకారపు రాములు,బూర శ్యాం గౌడ్, బొట్ల మధు,బైరి అశోక్,అర్షం కూమార్ బుద్దె నాగరాజు,కత్తుల శ్రీనివాస్,యండి.ఆఫిజ్,గఫార్,నాగుల రాజు,
బరిగల వియజ,సంతోష్ రాంబాబులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో కలిసి ఐసీ లో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్దిని సందర్శించిన నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి.



ఖానాపురం, జూలై 27 (వుదయం ప్రతినిధి):
సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఐసిలో వైద్య బృందం వెంటిలేషన్ పై అందిస్తున్న చికిత్స విధానాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావుతో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు కలిసి వెళ్లి సందర్శించి,
మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే పెద్ది త్వరగా కోలుకోవాలని దేవుళ్ళకు వైద్య బృందానికి మొక్కుతున్నట్టు తెలుపుతూ, మాజీ ఎమ్మెల్యే పెద్ది త్వరగా కోలుకుంటారని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కేటీఆర్ వెంట పలువురు ప్రముఖులు ఎమ్మెల్యేలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# కథానాయకుడు జననాయకుడైన వేళ

**- ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించిన జననాయకుడు సినిమా**

హైదరాబాద్ :ఇటీవలి కాలంలో భారతీయ సినీ పరిశ్రమలో ఎన్నో సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిలో కొన్ని వినోదానికి ప్రాధాన్యం ఇవ్వగా, మరికొన్ని రాజకీయ, సామాజిక అంశాలను స్పృశించాయి. అయితే కొన్నిసార్లు మతం, కులం, ప్రాంతీయత వంటి అంశాల చుట్టూ కథలు తిరుగుతూ సమాజంలో విభేదాలను పెంచేలా ఉ న్నాయనే విమర్శలు కూడా వినిపించాయి.



అలాంటి సమయంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, మానవత్వం, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రధానాంశాలుగా తీసుకుని ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం "జననాయకుడు". ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో విజయ్ దళపతి నటించగా, కథానాయికగా పూజా హెగ్డే నటించారు. ఇతర ముఖ్య పాత్రల్లో పలువురు ప్రముఖ నటీనటులు ప్రకాష్ రాజ్ తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. దర్శకుడు ఈ చిత్రాన్ని కేవలం రాజకీయ కథగా కాకుండా, సమాజానికి ఒక సందేశాన్ని అందించే విధంగా రూపొందించారు.
సినిమాలో హీరో ఒక సాధారణ వ్యక్తిగా ప్రారంభమై ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ, వారి నమ్మకాన్ని సంపాదించి చివరకు ప్రజల చేతనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం కథలో ప్రధాన ఆకర్షణ. ఈ ప్రయాణం ద్వారా అధికారం అంటే కుటుంబ వారసత్వం కాదని, ప్రజల విశ్వాసంతో సాధించాల్సిన బాధ్యత అని సినిమా స్పష్టంగా తెలియజేస్తుంది.
"జననాయకుడు" అనే పదానికి నిజమైన అర్థాన్ని ఈ సినిమా చూపిస్తుంది. కులం, మతం, భాష, ప్రాంతం అనే భేదాలు లేకుండా అందరూ సమానులే అనే భావనను బలంగా ప్రతిపాదిస్తుంది. ప్రజాస్వామ్యం అంటే కొద్ది మంది కుటుంబాల పాలన కాదని, ప్రజలే అసలైన యజమానులని, ప్రజల తీర్పే అంతిమమని సినిమా స్పష్టం చేస్తుంది.
దేశాన్ని విభజించి రాజకీయ లాభాలు పొందాలని చూసే ఆలోచనలకు ఈ చిత్రం గట్టి సమాధానం ఇస్తుంది. మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం కాకుండా పరస్పర గౌరవం, సహనం, సోదరభావం అవసరమని ప్రతి సన్నివేశం ద్వారా దర్శకుడు చెప్పే ప్రయత్నం చేశారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమనే గౌరవాన్ని నిలబెట్టేది ప్రజల ఐక్యతేనని చిత్రం గుర్తు చేస్తుంది.
ఈ సినిమాలో యువతకు ప్రత్యేక సందేశం ఉంది. ప్రశ్నించే స్వభావం ప్రజాస్వామ్యానికి ప్రాణం అని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై స్పందించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిదేనని దర్శకుడు బలంగా చాటి చెప్పారు. ప్రశ్నించడం వల్లే మార్పు వస్తుందని, బాధ్యతాయుతమైన యువతే దేశ భవిష్యత్తును నిర్మిస్తుందని సినిమా ప్రేరణనిస్తుంది.
మహిళల పట్ల గౌరవం, వారి ఆశయాలకు ప్రోత్సాహం ఇవ్వడం, సమాన అవకాశాలు కల్పించడం వంటి అంశాలను కూడా ఈ చిత్రం ఎంతో హృద్యంగా చూపించింది. మహిళలను కేవలం సహాయక పాత్రలుగా కాకుండా, సమాజ మార్పులో కీలక శక్తిగా చిత్రీకరించడం ఈ సినిమాకు మరో ప్రత్యేకత. పోటీ పరీక్షలు మాత్రమే కాదు, ఏ రంగంలోనైనా కష్టపడి ముందుకు రావాలనుకునే ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని సినిమా గుర్తు చేస్తుంది.
మానవత్వం, సేవాభావం, సమానత్వం, ప్రజాస్వామ్యంపై నమ్మకం వంటి విలువలను వినోదంతో కలిపి చెప్పడంలో దర్శకుడు విజయవంతమయ్యారని చెప్పవచ్చు. సాంకేతికంగా కూడా సినిమా మంచి స్థాయిలో నిలుస్తుంది. నేపథ్య సంగీతం, సినిమాటోగ్రఫీ, సంభాషణలు, భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఆలోచింపజేస్తాయి.
విజయ్ దళపతి తన పాత్రలో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, భావోద్వేగాలను సమతూకంగా ప్రదర్శించగా, పూజ హెగ్డే తన పాత్రకు చక్కని న్యాయం చేశారు. ఇతర నటీనటులు కూడా కథకు అవసరమైన బలాన్ని అందించారు.
మొత్తంగా "జననాయకుడు" ఒక రాజకీయ సినిమా మాత్రమే కాదు; ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, మహిళా సాధికారత, యువత బాధ్యత, మానవత్వం వంటి అంశాలను ఆలోచింపజేసే సందేశాత్మక చిత్రం. ప్రతి తరం, ముఖ్యంగా నేటి యువత తప్పక చూడాల్సిన సినిమాల్లో ఇది ఒకటిగా నిలుస్తుంది. వినోదంతో పాటు సమాజానికి ఉపయోగపడే విలువలను అందించే ఈ చిత్రం నిజమైన లి"కథానాయకుడు జననాయకుడిగా మారిన కథ"లిను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తుంది.

# విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలి

**ఎస్ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ వరదా రెడ్డి**

హసన్ పర్తి జూలై27 (వుదయం ప్రతినిధి): సమాజంలో వేగంగా మారుతున్న పరిస్థితుల కనుగుణంగా విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానం పై నైపుణ్యాన్ని సాధించుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాది చేసుకోవాలని ఎస్ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఎనగందుల వరదారెడ్డి సూచించారు. హనుమకొండ. కరీంనగర్ ప్రధాన రహదారిలోని మండలం అనంతసాగర్ సమీపంలోని ఎస్ఆర్ యూనివర్సిటీలో నూతనంగా చేరిన మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ ఓరియంటేషన్ సమావేశాన్ని ఛాన్సలర్ ప్రారంభించారు విద్యార్థుల ఉన్నత విద్యా ప్రయాణానికి శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమంలో 5,000 మందికి పైగా విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛాన్సలర్ మాట్లాడుతూ యూనివర్సిటీలో గడిపే నాలుగేళ్లు విద్యార్థుల భవిష్యత్తు, కెరీర్, జీవితాన్ని తీర్చిదిద్దడంలో అత్యంత కీలకమైనవని అన్నారు. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణ, సమయపాలన, క్రమబద్ధత పాటిస్తూ విద్యా, సహపాఠ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ, సరైన నిర్ణయాలు తీసుకుని తమ లక్ష్యాల పై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమానికి యూనివర్సిటీ కట్టుబడి ఉ ందని పేర్కొంటూ, తమ నాలుగేళ్ల విద్యా కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ ఆసక్తి, ప్రశ్నించే తత్వంతో కూడిన అభ్యాసానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తమ సౌకర్య పరిధి నుంచి




బయటకు వచ్చి కొత్త అవకాశాలను అన్వేషించాలని అన్నారు. . యూనివర్సిటీలోని పరిశోధనా వాతావరణం, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అధునాతన ప్రయోగశాలలు, ఇతర విద్యా వనరులను విద్యార్థులు పూర్తిస్థాయిలోవినియోగించుకోవాలని కోరారు.వైస్ ఛాన్సలర్ వి.మహేష్ ఎస్ఆర్ యూనివర్సిటీ సాధించిన విద్యా విజయాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన విద్యా వ్యవస్థను వివరించారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో భారతదేశంలోని టాప్--100 ఇంజినీరింగ్ సంస్థల్లో యూనివర్సిటీ నిరంతరం స్థానం పొందుతోందని అన్నారు.రిజిస్ట్రార్ పి.వి. రమణారావు మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, విద్యార్థుల సంక్షేమం, భద్రత, సమగ్ర అభివృద్ధికి యూనివర్సిటీ కట్టుబడి ఉందని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యా వాతావరణం, వసతి సౌకర్యాలు, క్రీడలు, వెల్‌నెస్ సదుపాయాలు, మెంటరింగ్, కౌన్సెలింగ్ వ్యవస్థలను వివరించారు. డీన్--ఆపరేషన్స్ అండ్ గ్రోత్ ఆర్. అర్చనా రెడ్డి మాట్లాడుతూ, కెరీర్, ఉన్నత విద్య, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైపు విద్యార్థులను ప్రోత్సహించేందుకు యూనివర్సిటీ అందిస్తున్న సమగ్ర సహాయక వ్యవస్థలను వివరించారు. 2026లో పట్టభద్రులైన విద్యార్థుల బ్యాచ్ 1,500కి పైగా ఇంటర్న్‌షిప్‌లు, 1,530 ప్లేస్‌మెంట్ ఆఫర్లు సాధించిందని, ఇందులో అమెజాన్ నుంచి అత్యధికంగా. 44 లక్షల వార్షిక వేతన ప్యాకేజీ లభించిందని తెలిపారు. డీన్--అకడమిక్స్ ఎ. శ్రీనివాస్ ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఇండక్షన్ ప్రోగ్రామ్ షెడ్యూల్‌ను వివరించారు.ఓరియంటేషన్ కార్యక్రమంలో ఎస్ఆర్ యూనివర్సిటీని ఎంచుకోవడం పై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను పంచుకోగా, నూతన విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని ప్రారంభించేందుకు ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు విద్యా ప్రయాణానికి ఈ కార్యక్రమం చక్కటి నాంది పలికింది.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన సోదా రామకృష్ణ



పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణానికి చెందిన తోట కీర్తి--విజయ్ పటేల్ దంపతుల కుమారుడు మహాన్స్ రుద్ర తొలి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఆర్ఆర్ గార్డెన్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పరకాల పట్టణ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రేగొండ నడిపెల్లి విజన్ రావు, పిట్ట దేవేందర్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు.




**పాలన అంటే పెత్తనం కాదు. సమాజ హితం. పీపుల్స్ మార్చ్ నుంచే ప్రజాహిత ఇందిరమ్మ పథకాలు: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.**

**మధిర, జూలై 27, వుదయం ప్రతినిధి:**

ఉచిత పథకాలు అనేవి రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి అని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పష్టంగా ప్రకటించారు. మిడిమిడి జ్ఞానంతో తెలిసి తెలియక చాలామంది ఉచిత పథకాల పైన విమర్శ చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పరిశ్రమలు ప్రాజెక్టులు ఇతర అనేక అంశాలపై ప్రభుత్వం పెట్టుబడి పెట్టినట్లుగానే పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరి పైన ప్రభుత్వం పెట్టుబడి పెడుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడి ఫలితాలు ప్రజలు అభివృద్ధి చెంది ఆర్థికంగా, సామాజికంగా ముందుకు వెళ్లేందుకు దోహదం చేసేవిగా ఉంటాయని ఆయన అన్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారాన్ని అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డ కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఆశయమని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల శారీరక,మానసిక వికాసం కోసం ఉదయమే రుచికరమైన, శుచిశుభ్రతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.బడ్జెట్లో ప్రకటించిన విధంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత అల్పాహార పథకాన్ని మధిర నియోజకవర్గంలో ప్రారంభించినట్లు చెప్పారు.ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ఏ బిడ్డ కూడాఅర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదు. ఇక్కడ పుట్టిన ప్రతి బిడ్డ.రాష్ట్ర భవిష్యత్తు అని ఆయన చెప్పారు వారి భవిష్యత్తే మన భవిష్యత్తు.అటువంటి బిడ్డల భవిష్యత్తు కోసం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంతృప్తికరంగాఉదయం పూట బ్రేక్ ఫాస్ట్ చేసి చదువుకోవాలని అన్నారు. రుచికరమైన, శుచి శుభ్రతతో కూడిన న్యూట్రిషియస్ ఫుడ్ నిమనం అందించాలని చెప్పి క్యాబినెట్ చేసిన నిర్ణయం మేరకు బడ్జెట్లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన చెప్పారు.అర్ధాలతో పాఠశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పే పాఠాలను సరిగ్గా వినలేక,ఆకలితో సతమతమవుతూ చదువు మీద దృష్టి పెట్టలేని పరిస్థితి ఏ విద్యార్థికి రాకూడదనే ఆలోచనతో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఈ నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. మానవ వనరులుమన రాష్ట్ర సంపద. ఏ రాష్ట్ర అభివృద్ధికైనా సహజ వనరులు ఎంత అవసరమో సమర్థవంతమైన మానవ వనరులు కూడా అంతే అవసరమని భట్టి విక్రమార్క నొక్కి వక్కాణించారు.అత్యంత ప్రతిభావంతులుగా తయారైనటువంటి మానవ వనరులు ఉన్నటువంటి రాష్ట్రం గాని,దేశం గాని ప్రపంచంలో అత్యంత శక్తివంతంగా మారుతుందని ఆయన అన్నారు.రాష్ట్రానికే కాదు దేశానికి, ప్రపంచానికి కూడా దశా దిశా నిర్దేశం చేయగలిగినటువంటి మానవ వనరుల్ని సానబెట్టిన వజ్రాల్లాగా ప్రపంచం మీదికి మనం వదిలిపెట్టగలగాలి. అటువంటి వజ్రాల్ని తయారు చేసుకోవాల్సిన తరుణంలో మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పథకాన్నిరాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టే కార్యక్రమానికి నాంది పలికామని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 27 లక్షల మంది విద్యార్థులకి ఒకటే సమయానికి వేడిగా అల్పాహారం అందించడం అంటే ఇది ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం. ఈ దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లెక్కించాల్సిన అంశమని అన్నారు. సాధారణంగా ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలకు సమయానికి టిఫిన్ కట్టడమే తల్లిదండ్రులకు కష్టంగా మారిన రోజులివి. అలాంటిది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షల మంది, రెసిడెన్షియల్ స్కూళ్లలోని 7 లక్షల మంది పిల్లలతోకలిపి మొత్తం 27 లక్షల మందికి ఒకే సమయానికి వేడివేడిగా అల్పాహారం అందించడం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ, ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున అల్పాహారం అందించే వ్యవస్థ లేదని భట్టి పేర్కొన్నారు. సంకల్పం మంచిదైతే భగవంతుని ఆశీస్సులు ఉంటాయని, అందుకే సాధ్యం కాదనుకున్న ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రభుత్వం సాధ్యం చేసి చూపిందని డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేశారు.హరే కృష్ణ మిషన్ భాగస్వామ్యంతో పకడ్బందీగా, అత్యంత శుభ్రమైన వాతావరణంలో మెకనైజ్డ్ కిచెన్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం మధిరలోని తాత్కాలిక సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా 16 మండలాల స్కూళ్లకు వాహనాల్లో అల్పాహారం అందిస్తున్నామని అన్నారు. రాబోయే 3 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా శాశ్వత కిచెన్ నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారాన్ని అందించనున్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు.పిల్లలకు అందించే అల్పాహారంతో పాటు పౌష్టికాహారం కోసం వారానికి 3 రోజులు పాలు, మరో 3 రోజులు రాగి జావను ప్రత్యేకంగా అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బడి పిల్లలతో కలిసి భోజనం చేయడం తన రాజకీయ జీవితంలో ఎన్నడూ లేనంత తృప్తిని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.పాలన అంటే ఒక హోదా కాదు. అధికారం అంటే పెత్తనం చలాయించడం కాదు. అధికారమన్నా, పాలనన్నా ఉన్న వనరుల్ని పోగేసి సమాజ హితం కోసం ప్రణాళికలు తయారు చేయడం వారి అభివృద్ధి కోసం పునాదులు వేయాలని ఆలోచనతో ముందుకు సాగాలని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వాళ్లకోసం రూ 5 లక్షలతో ఒక్కొక్క ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతుందన్నారు.గృహ ప్రవేశానికి మనం వెళ్లినప్పుడు ఆ పేదవాళ్ల కళ్లల్లో ఆనందం చూస్తే ఇది కదా పాలన అనే అనుభూతి కలుగుతోంది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూశానని భట్టి విక్రమార్క చెప్పారు.ఈ సమయంలో బడుల దుస్థితి,నిరుద్యోగుల ఆవేదన, ఇల్లు లేని పేదల బాధలను విన్నానని చెప్పారు.ఆనాడే నా మనసులో రూపుదిద్దుకున్న ఆలోచనలే నేడు ఒక్కొక్కటిగా పథకాలుగా మారుతున్నాయని భావోద్వేగానికి లోనవుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ₹22,500 కోట్లతో మొదటి విడతలోనే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశాం.మహాలక్ష్మి పథకంతో సగం జనాభా ఉన్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆర్థికంగా తోడ్పాటునందిస్తున్నాం.మహిళలను కోటీశ్వరులను చేసేందుకు బ్యాంక్ లింకేజీ ద్వారా ఇప్పటికే 67,000 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం.పేద కుటుంబ వైద్య పరిమితిని ఏకంగా 10 లక్షలకు పెంచాం.కోటి 6 లక్షల కుటుంబాలకు నెలకు మనిషికి 6 కేజీల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తున్నాం.కేవలం 9 రోజుల్లోనే 9,000కోట్ల నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# ఓటు హక్కు పోతే పౌరసత్వమే ప్రశ్నార్థకం.



**ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి పునాది:ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.**

**మధిర, జూలై 27, వుదయం ప్రతినిధి:**

భారత రాజ్యాంగం పౌరులందరికీ కల్పించిన ఓటు హక్కును పరిరక్షించడమే ప్రజాస్వామ్యానికి అసలైన సూత్రమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కితాబిచ్చారు. మధిర నియోజకవర్గానికి చెందిన బిఎల్ఏలు, వారి కుటుంబ సభ్యులతో మాటూరుపేటలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశవ్యాప్తంగా ఇతర రాజకీయ పార్టీలకు చెందిన ఓటర్ల పేర్లను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత ద్వారా గుర్తించి తొలగించే కుట్రలు జరుగుతున్నాయని భట్టి ఆరోపించారు.బీజేపీ నేతృత్వంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ రకంగా ఓట్లను తొలగించి లబ్ధి పొందారని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికే తీవ్ర ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కును కోల్పోతే భవిష్యత్తులో రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆఖరికి ఈ దేశ పౌరసత్వం కూడా ప్రశ్నార్థకమై డిటెన్షన్ సెంటర్లకు వెళ్లాల్సిన దారుణ పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరికీ కాపాడే బాధ్యత కాంగ్రెస్ సైనికులుగా బిఎల్ఏలదేనని స్పష్టం చేశారు. సొంత వ్యాపారాలు, కుటుంబ వ్యవహారాలను పక్కనపెట్టి నెల రోజులుగా సామాజిక బాధ్యతగా పనిచేస్తున్న బిఎల్ఏలను, వారి వెనుకనుంచి ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులను భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు.పార్టీ కోసం నిరంతరం కష్టపడే ప్రతీ బిఎల్ఏ కుటుంబం బాధ్యతను, వారి పిల్లల చదువు, ఉద్యోగ అవకాశాలలో సహకారాన్ని పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.మధిర నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 90 శాతం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.మిగిలిన 10 శాతంలో చనిపోయిన వారి వివరాలను తొలగించడం,శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని గుర్తించడం వంటి పనులను బూత్‌ల వారీగా పరిశీలించి 100 శాతం నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్న పీసీసీ ప్రతినిధులను అభినందిస్తూ, బిఎల్ఏలు ఎటువంటి విసుగు చెందకుండా సమన్వయంతో పనిచేసి ఈ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి కోరారు.

# ఈడిల సిఫార్సులు వెంటనే అమలు




**మధిర జూలై 27, వుదయం ప్రతినిధి:**

ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంగా యూనియన్ లతో ఈడిల కమిటీ చర్చించి అంగీకరించిన అంశాలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల వద్ద ధర్నా లకు టి ఎస్ ఆర్ టి సి,ఎస్ డబ్ల్యూ ఎఫ్, సిఐటియు పిలుపునిచ్చారు. మధిర డిపో వద్ద ఈ క్రింది డిమాండ్స్ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు.ఉద్యోగ భద్రత కొరకు కమిటీ వెంటనే నియమించాలని అలవెన్సు లు 80 శాతం పెంచి తక్షణమే అమలు చేయాలని,బ్రెడ్ విన్నర్ స్కీమ్ లో అపాయింట్మెంట్ అయిన వారిని వెంటనే రెగ్యులర్ చేయాలి.జూనియర్ అసిస్టెంట్ టెస్ట్ పాస్ అయిన వారందరికీ పోస్టింగ్ ఇవ్వాలని,పనిభారం తగ్గించాలని, కార్మిక సంఘాలు తో చర్చించాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జె. పద్మావతి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్,అధ్యక్షులు చంద్ర రావు కార్యదర్శి కోటయ్య,వెంకట్రామమ్మ, వెంకట లక్ష్మి, నాగరాజు,బండి శ్రీను,ఎల్విపి రెడ్డి,కందుల రామ కృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

# హెచ్ఎం అక్రమాలపై చర్యలేవి?




**జులై 31న కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష 'కార్పొరేట్ విద్య నియంత్రణ JAC' హెచ్చరిక***

**మునుగోడు, జూలై 27 (వుదయం):**

మునుగోడు మండలం కొతులారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) ప్రధానోపాధ్యాయుడు పోకబత్తి వివేకానంద చేపట్టిన అవినీతి, ఫోర్జరీ సంతకాలు, అభ్యంతరకర ప్రవర్తనపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని 'కార్పొరేట్ విద్య నియంత్రణ JAC' రాష్ట్ర కార్యదర్శి బోల్గురి ముకేష్ డిమాండ్ చేశారు. హెచ్ఎంపై వచ్చిన ఆరోపణలపై అధికారులకు స్పష్టమైన ఆధారాలు సమర్పించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు.ఈ మేరకు సోమవారం నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ని కలసి వినతిపత్రం అందజేశారు. హెచ్ఎంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే చేపడుతున్నట్లు హెచ్చరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా సేకరించినపక్కా ఆధారాలతో

# కలాం సేవలు దేశానికి చిరస్మరణీయం: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు



**కోదాడ, జూలై 27(వుదయం)**

మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని సోమవారం కోదాడ పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులతో కలిసి కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ, భారత శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి డాక్టర్ కలాం అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశానికి తొలి క్షిపణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. పేద కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత పదవిని అధిరోహించి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించుకున్న మహనీయుడిగా కలాం నిలిచారని కొనియాడారు.

నేటి యువత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్ట్ చీఫ్ అడ్వైజర్ పైడిమర్రి సత్యబాబు, గరిణే శ్రీధర్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి వెంకటరమణ, దేవరశెట్టి శంకర్రావు, చిట్టిప్రోలు నారాయణ, గుడుగుంట్ల సాయి, వెంపటి ప్రసాద్, కిట్స్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యమే రాష్ట్ర భవిష్యత్తు




**మధిర, జూలై 27, వుదయం ప్రతినిధి:**

చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి ప్రారంభించిన చిల్డ్రన్స్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి ఉదయం పోషకాహారంతో కూడిన అల్పాహారం తీసుకోవడం ద్వారా చదువులో ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ఎంతో అభినందనీయమని ఆయనకొనియాడారు.పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆనందంగా కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మొక్కలు నాటడం మన అందరి బాధ్యత: రూరల్ ఎస్సై యాకూబ్



**కోదాడ, జూలై 27(వుదయం)**

వనమహోత్సవం సందర్భంగా కోదాడ మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో రూరల్ ఎస్సై షేక్ యాకూబ్ సర్పంచ్ సురేష్ తో కలిసి పాల్గొన్నారు.మొక్కలు నాటిన అనంతరం ఎస్సై యాకూబ్ మాట్లాడుతూ, "మొక్కలు నాటడం మన అందరి బాధ్యతని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. నేడు నాటే మొక్కలే రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయి" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, అధికారులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటారు. వనమహోత్సవం విజయవంతం కావాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్సై యాకూబ్ పిలుపునిచ్చారు.

# ప్రకృతిని కాపాడండి.. భవిష్యత్తును సంరక్షించండి బడుగుల సైదులు, విద్యా, సామాజిక, ఆర్థిక, పర్యావరణ విశ్లేషకులు.



**కోదాడ జూలై 27(వుదయం)**

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి, భావితరాల మనుగడకు స్వచ్ఛమైన పర్యావరణం, సహజ వనరుల పరిరక్షణ అత్యంత అవసరమని విద్యా, సామాజిక, ఆర్థిక, పర్యావరణ విశ్లేషకులు బడుగుల సైదులు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూలై 28న నిర్వహించే ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశమన్నారు.1972లో స్టాక్‌హోమ్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి పర్యావరణ సదస్సు, 1980లో ప్రపంచ పర్యావరణ వ్యూహం, 1992లో రియో ఎర్త్ సమ్మిట్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాలు ప్రకృతి పరిరక్షణకు బాటలు వేశాయని తెలిపారు. 2017 నుంచి జూలై 28ను ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంగా విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.ప్రస్తుతం అడవుల నరికివేత, అక్రమ వన్యప్రాణుల వ్యాపారం, కాలుష్యం, వాతావరణ మార్పులు ప్రకృతికి ప్రధాన సవాళ్లుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్ అభియాన్, ప్రాజెక్ట్ టైగర్, మ్యాంగ్రోవ్స్ ఫర్ ది ఫ్యూచర్ వంటి కార్యక్రమాలు ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.సహజ వనరుల సంరక్షణ కోసం మొక్కలు నాటడం, నీరు-విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం, వ్యర్థాలను తగ్గించి రీసైక్లింగ్ చేయడం, ప్రజా రవాణాను ఉపయోగించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ఇంటింటా పెరటి తోటలు, కంపోస్ట్ తయారీ వంటి పర్యావరణహిత చర్యలను ప్రతి కుటుంబం అలవాటు చేసుకోవాలని సూచించారు.ప్రకృతి పరిరక్షణపై చిన్ననాటి నుంచే పిల్లల్లో అవగాహన పెంపొందించాలని, ప్రకృతి పరిరక్షకుల జీవిత చరిత్రలు చదివించడం, పర్యావరణానికి సంబంధించిన డాక్యుమెంటరీలు చూపించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. విద్యాసంస్థల్లో మొక్కల నాటకం, బడి తోటలు, పక్షులకు నీటి పాత్రల ఏర్పాటు, నీరు-విద్యుత్ పొదుపు, ప్లాస్టిక్ నిర్మూలన, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రకృతి అవగాహన ర్యాలీలు, క్విజ్‌లు, వ్యాసరచన, ప్రసంగ పోటీలు, ఎకో అండ్ ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు."ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితం. ప్రతి పౌరుడు ప్రకృతి పరిరక్షణను తన బాధ్యతగా భావించి పర్యావరణహిత జీవనశైలిని అవలంబించాలి" అని బడుగుల సైదులు పిలుపునిచ్చారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ABDM అమలుకు ప్రత్యేక చర్యలు

**యాదాద్రి భువనగిరి.**

భువనగిరి, జూలై 27: యాదాద్రి భువనగిరి జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ABDM) మోడల్ జిల్లాగా ఎంపిక చేసిన నేపథ్యంలో, గౌరవ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో ABDM అమలుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. మనోహర్, MBBS, MD తెలిపారు.జిల్లాలోని అన్ని నమోదిత ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఫార్మసీలు మరియు మెడికల్ షాపులకు సంబంధించిన హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ (HFR) మరియు వైద్యులు, ఆరోగ్య నిపుణులకు సంబంధించిన హెల్త్‌కేర్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ (HPR) నమోదును 39 ప్రత్యేక బృందాల ద్వారా పూర్తి చేసినట్లు డా. మనోహర్ తెలిపారు.తదుపరి దశలో ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఫార్మసీలు, మెడికల్ షాపులు మరియు లేబొరేటరీలలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ABDM) సమర్థవంతమైన అమలు కోసం జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆరోగ్య సంస్థల వైద్యులు, ఆరోగ్య నిపుణులు మరియు యాజమాన్య ప్రతినిధులకు ఒకరోజు అవగాహన వర్క్‌షాప్ మరియు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు, ఆరోగ్య సమాచారాన్ని సురక్షితంగా డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకురావడం, ఆరోగ్య సేవల్లో పారదర్శకత మరియు సమర్థతను పెంచడం ప్రధాన లక్ష్యమని డా. మనోహర్ తెలిపారు. ABDMలో భాగంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ABHA), హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ (HFR), హెల్త్‌కేర్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ (HPR), పర్సనల్ ఆరోగ్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇప్పటికే గౌరవ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్, క్లినిక్‌లు మరియు డయాగ్నస్టిక్ సెంటర్లలో HFR, HPR నమోదు ప్రక్రియను పూర్తి చేసినట్లు డా. మనోహర్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో ABDM అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన తెలిపారు. నేషనల్ హెల్త్ అథారిటీ (NHA) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (CEO) ABDM అమలు పురోగతిని సమీక్షించి, దేశవ్యాప్తంగా అన్ని ఆరోగ్య సంస్థలు, ఫార్మసీలు మరియు పట్టణంలోని IDOC కలెక్టరేట్ మీ హాజరు కావాలని డా. మనోహర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ABDMలోని వివిధ అంశాలు, HFR మరియు HPR నమోదు విధానం, ABHA మరియు PHR వినియోగం, డిజిటల్ ఆరోగ్య సేవల ప్రయోజనాలు మరియు ఆరోగ్య సంస్థల్లో ABDM అమలు విధానంపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు అవగాహన కల్పించనున్నారని తెలిపారు. ABDM అమలులో యాదాద్రి భువనగిరి జిల్లాను దేశంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఆరోగ్య సంస్థ, వైద్యుడు, ఆరోగ్య నిపుణుడు మరియు యాజమాన్య ప్రతినిధి సహకరించాలని ఆయన కోరారు. ABDM ద్వారా ప్రజలకు మెరుగైన, సురక్షితమైన, సమర్థవంతమైన మరియు సమగ్ర డిజిటల్ ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. మనోహర్ తెలిపారు.


# ఆగస్టు 1న టిపియూఎస్ మహాధర్నా: పోస్టర్ ఆవిష్కరణ

**చండూరు,జూలై 27 (వుదయం):**

ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS) ఆధ్వర్యంలో ఆగస్టు 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'మహాధర్నా' పోస్టర్‌ను ఎంఈఓ సుధాకర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు.చండూరు మండల కేంద్రంలోని ZPHS పాఠశాలలో నిర్వహిస్తున్న మూడు రోజుల ఎస్‌జీటీల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకుంటూనే, విద్యా వ్యవస్థ సమగ్ర వికాసానికి కృషి చేయాలని సూచించారు.టిపియూఎస్ మండల అధ్యక్షుడు వీరేశం మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు, పీఆర్సీ అమలు, ఐదు డీఏల విడుదల, పెన్షనర్ల బకాయిల చెల్లింపు తదితర న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆగస్టు 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది ఏ ఒక్క సంఘానికి పరిమితమైన పోరాటం కాదని, ఉపాధ్యాయులందరి హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న పోరాటమని స్పష్టం చేశారు. సంఘాలకు అతీతంగా ప్రతీ ఉపాధ్యాయుడు, ఉద్యోగి, పెన్షనర్ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపియూఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాలస్వామి, సంఘ ప్రతినిధులు, శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలవరంలో తాటి వానలు నాటిన ఎక్సైజ్ శాఖ అధికారులు

**అనంతగిరి జూలై 27 వుదయం**



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండలం పాలవరం గ్రామంలోని కొత్త కాటమయ్య గుడి ప్రాంగణంలో ఎక్సైజ్ ఎస్ఐ యాదయ్య ఖర్జూర,ఈత వనాల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకాన్ని ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.గౌడ సంఘం సర్పంచ్ కాసాని వెంకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్,ఉప సర్పంచ్ బెల్లంకొండ అంజయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య,గౌడ సంఘం ఉప సర్పంచ్ మట్టపల్లి వెంకన్న,గ్రామ కార్యదర్శి దొంగరి వెంకటేష్,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు



యాదాద్రి భువనగిరి జిల్లా

సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 134 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 64 , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 17, సర్వే ల్యాండ్స్ 8, మున్సిపాలిటీ 8,డి.పి. ఓ 6, మైనింగ్ 4, ఉపాధి కల్పన 3, సంక్షేమ శాఖ 3, వైద్య ఆరోగ్య 2,ఇరిగేషన్ 2,జిల్లా పరిషత్2, వ్యవసాయ 2,విద్య శాఖ 2, సివిల్ సప్లై,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,విద్యుత్,ఎల్.డి. ఎం, డి . సి. ఓ (TGSWREI), ఆర్టీసీ,హౌసింగ్, చేనేత మరియు జౌళి ,కోపరేటివ్,పౌర సంబంధాలు,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ.... స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు.వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరి కి బదులు ప్రత్యామ్నాయ (తక్కువ నీటి) పంటలు వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ నెల 28వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎల్ ని నో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులు, సూక్ష్మ సాగునీటి వినియోగం తదితర అంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని మండల స్పెషల్ అధికారులకు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ, డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్, కృతిక, జెడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణా అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ అలివేలు , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా (27 జూలై, 2026, జిల్లా కలెక్టరేట్,భువనగిరి టౌన్)**

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్భువనగిరి టౌన్:మిషన్ భగీరథ పథకంలో గత పదేళ్లుగా అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు తాగునీరు అందిస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న వేతనాల్లో సగానికి పైగా ఏజెన్సీ దోచుకుంటోందని సీఐటీయూ (CITU) జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ & వర్కర్స్ యూనియన్ (CITU) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది .అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ..."జిల్లాలో మిషన్ భగీరథ పథకం లో లైన్‌మెన్లు, ఫిట్టర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలను ఇవ్వడం లేదని జూలై 17న జివిఎల్ బిఆర్ (GLBR) పంప్ హౌస్ ,తుర్కపల్లి వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ గారి సమక్షంలో కాండిడేట్ వెరిఫికేషన్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులకు వాచ్‌మెన్‌కు ₹18,150/, హెల్పర్‌కు ₹19,500/, ఫిట్టర్‌కు ₹23,250/ , చొప్పున వేతనం ఇవ్వాల్సి ఉందనీ కానీ మెగా కంపెనీ మాత్రం కార్మికులకు కేవలం ₹10,080/ మాత్రమే చెల్లిస్తూ, నెలకు ఒక్కో కార్మికుడి నుంచి ₹13,500/ ల నుండి ₹8,000/ ల వరకు దోపిడీ చేస్తోంది" అని ఆరోపించారు.పెరిగిన



నిత్యావసర ధరల దృష్ట్యా నెలకు ₹10,000 వేతనంతో కుటుంబాలను పోషించుకోవడం అత్యంత భారంగా మారిందని, అప్పుల పాలవుతూ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల వేతనాలలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం ₹26,000/ ఇవ్వాలి. మోసానికి పాల్పడుతున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. గ పదేళ్లుగా పనిచేస్తున్న కార్మికులందరికీ వెంటనే అధికారిక ఐడీ కార్డులు జారీ చేయాలి. విధి నిర్వహణలో పాము కాటుకు గురైన లైన్‌మెన్ కావాడి రమేష్ పూర్తి వైద్య ఖర్చులు మేఘకంపనీ భరించాలని, వారి కుటుంబాన్ని మెగా కంపెనీ యాజమాన్యం ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహించే కార్మికులకు టార్చ్ లైట్లు, నైట్ సూట్లు, రెయిన్ కోట్లు మరియు అవసరమైన సేఫ్టీ కిట్లు అందించాలి.క్షేత్రస్థాయి ప్రయాణాలు, ప్రమాదకర విధుల దృష్ట్యా ప్రతినెల ₹5,000/ ట్రావెల్/పెట్రోల్ అలవెన్స్ చెల్లించాలన్నారు.కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కల్లూరి మల్లేశం హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ మల్లేశం జిల్లా ఉపాధ్యక్షులు సంపత్,కుమారస్వామి, జంగయ్య, నాయకులు శ్రీకాంత్ నవీన్,వెంకటేష్, మహేష్ ,ప్రశాంత్, యాదగిరి , చంద్రమౌళి, అశోక్,మల్లేష్, రవి,తదితరులు పాల్గొన్నారు

# నీట్ పేపర్ లీక్ వల్ల ప్రాణాలు కోల్పోయినవిద్యార్థులకు నివాళిగా



**యాదాద్రి భువనగిరి జిల్లా . 27 జూలై 2026.**

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలోకాగడాల ప్రదర్శననీట్ పేపర్ లీక్ వల్ల మానసిక వేదనతో ఆత్మహత్యలు చేసుకుని ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కాగడాలు, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి, పిసిసి సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ వల్ల దాదాపు 21 మంది విద్యార్థులు వారి ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది విద్యార్థులు ఆందోళనలో తీవ్రంగా గాయపడ్డారని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో విద్వేషాన్ని పెంచి పోషించే పనిలో తప్ప ఇతర ఎవరి బాధలను పట్టించుకునే పరిస్థితిలో లేదని కేంద్ర బీజేపీ ప్రభుత్వంలో ఇప్పటివరకు 1542 సార్లు వివిధ పరీక్షల పేపరు లీక అయ్యాయని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో చేతులు దులుపుకుంటే చూస్తూ ఊరుకోమని , ఢిల్లీ లాఠీఛార్జ్ విద్యార్థులపై దాడికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, చనిపోయిన విద్యార్థుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంగడి నాగరాజు, గుర్రాల శ్రీను, ఎండి బురాన్,పోలిశెట్టి అనిల్ కుమార్, సూదగాని రాజు, ఎండి బబ్లు, ఎండి మజార్, బెండే లాల్ రాజ్, కాకునూరి మహేందర్ ,నాగారం శంకర్, బింగి నరేష్,ఏడుమేకల మహేష్, బట్టు సందీప్, సూర్పంగ చందు, బొల్లేపల్లి వినయ్, రఫియోద్దిన్, కొల్లూరి రాజు,పోత్నాక్ సన్నీ, అసద్ , మసూద్,, రేగు రమేష్,పుట్ట శివ, భూషపాక శివ చరణ్, తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు



**యాదాద్రి భువనగిరి జిల్లా . 27 జూలై 2026**

బీబీనగర్‌లో వృద్ధ దంపతులను మోసం చేసి బంగారు మంగళసూత్రం అపహరించిన ఇద్దరు నిందితుల అరెస్ట్ – చోరీ సొత్తు స్వాధీనంయాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, భువనగిరి డివిజన్ డీఎస్పీ శ్రీ బి. రవీందర్ గారి పర్యవేక్షణలో బీబీనగర్ పోలీసులు చైన్ స్నాచింగ్ కేసును విజయవంతంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. బీబీనగర్ పోలీస్ స్టేషన్ క్రైం నెం. 241/2026, సెక్షన్ 304(2) బీఎన్ఎస్ కేసు వివరాల ప్రకారం, 2026 జూలై 12న బీబీనగర్‌కు చెందిన శ్రీమతి కుక్కదువు అందాలు (65) తన భర్తతో కలిసి ఇంటి వద్ద ఉండగా, ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు తమను ప్రభుత్వ ప్రతినిధులుగా పరిచయం చేసుకుని, "ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం పథకానికి సంబంధించిన ఫోటోను అప్లోడ్ చేయాల్సి ఉంది" అంటూ నమ్మించారు.

ఫోటో తీసేందుకు మెడలో ఉన్న బంగారు మంగళసూత్రాన్ని తొలగించాలని చెప్పడంతో బాధితురాలు దానిని తీసి తన భర్తకు ఇచ్చింది. అదే సమయంలో నిందితులు బాధితురాలిని తోసివేసి, ఆమె భర్త చేతిలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించి ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన బీబీనగర్ పోలీసులు, విశ్వసనీయ సమాచారం మేరకు 2026 జూలై 26న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు.అరెస్టైన నిందితులు:. సింహాద్రి గంగాధరప్ప (22), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సత్యసాయి జిల్లా.2. జంగాల శివరాజ్ (38), కర్ణాటక రాష్ట్రం, చిక్కబళ్లాపూర్ జిల్లా.నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నవి: ☐ 30 గ్రాముల బంగారు మంగళసూత్రం ☐ ఎన్ఎస్-200 పల్సర్ మోటార్ సైకిల్ ☐ ఐఫోన్ మొబైల్ ఫోన్

నిందితుల మోసం చేసే విధానం:నిందితులు ప్రధానంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని, ప్రభుత్వ ఉచిత బియ్యం, పెన్షన్, కేవైసీ లేదా ఇతర సంక్షేమ పథకాల పేరుతో నమ్మకం కల్పించి, ఫోటో తీసేందుకు బంగారు గొలుసు లేదా మంగళసూత్రం తీసేయాలని చెప్పి, ఆభరణాలను అపహరించి పరారయ్యేవారని దర్యాప్తులో వెల్లడైంది.అలాగే, నిందితులపై ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి, పెనుకొండ, గోరంట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఆస్తి నేరాలకు సంబంధించిన కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు.ఈ కేసును ఛేదించడంలో బీబీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ శ్రీ ఎన్. రమేష్, హెడ్ కానిస్టేబుల్ బి. అంజయ్య, పోలీస్ కానిస్టేబుళ్లు పి. శ్రీనివాస్, జి. జనార్ధన్, అలాగే భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కొండారెడ్డి, రమేష్ విశేష కృషి చేశారు.ప్రజలకు సూచనలు:యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో ఇంటికి వచ్చే గుర్తు తెలియని వ్యక్తులను నమ్మవద్దు. బంగారు ఆభరణాలను ఎవరికీ అప్పగించవద్దు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు

# కేకే కమిటీ ఉద్యమకారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించాలి



**టీయూఎఫ్ దక్షిణ తెలంగాణ ఇన్చార్జి తోట నరసింహాచారి, రాష్ట్ర కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి టీ యు ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షుడు రేఖల బిక్షం**

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి**

నల్గొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల సంక్షేమం కోసం, ఉద్యమకారుల ఎంపిక కోసం ఏర్పాటైన కేకే కమిటీ ఉద్యమ కారుల ఎంపికను వెంటనే ప్రారంభించాలని ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్, ముఖ్య అతిదులు గా విచ్చేసిన టీవీ ఎఫ్ దక్షిణ తెలంగాణ ఇన్చార్జి తోట నరసింహాచారి, రాష్ట్ర కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి లు డిమాండ్ చేశారు, నల్గొండ జిల్లా కేంద్రంలో జయశంకర్ సార్ విగ్రహం దగ్గర జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడిన తెలంగాణ ఉద్యమకారులను ఆదుకునే దిశగా కేకే కమిటీని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం చర్చలు మీటింగులని సమయం వృధా చేయకుండా ప్రక్రియ ప్రారంభించాలని కోరారు *టీయూఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె శ్రీనివాస్ ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమానికి దక్షిణ తెలంగాణ ఇన్చార్జ్ డాక్టర్ తోట నరసింహాచారి, రాష్ట్ర కార్యదర్శి కర్ణ బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరికొండ మధు జిల్లా ప్రధాన కార్యదర్శులు తలారి యాదగిరి,, చెంగలి జంగయ్య,, ఉపాధ్యక్షులు రేకల బిక్షం,ప్రకాష్ లు కార్యదర్శులు కట్ట శ్రీనివాస్, కే చంద్రయ్యలు, నార్కట్పల్లి మండల అధ్యక్షులు కత్తుల దాస్, పెదవుర మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కృష్ణ,, జర్నలిస్ట్ ఫోరం నాయకులు అప్పారావు,,,రాజు.. కనగల్ ప్రధాన కార్యదర్శి నగేష్, తదితరులు పాల్గొన్నారు

# అమెరికాలోని జార్జియాటెక్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేషన్ సీటు సాధించిన యరమాద అశ్మిత్



**విద్యార్థిని అభినందించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి జూలై 27**

నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామానికి చెందిన యరమాద అశ్మిత్ సోమవారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లోఅమెరికాలోని ప్రముఖ జార్జియాటెక్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో గ్రాడ్యుయేషన్ సీటు సంపాదించిన నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామానికి చెందిన యరమాద అశ్మిత్ సోమవారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.తన ప్రతిభతో ప్రముఖ జార్జియాటెక్ యూనివర్సిటీలో సీటు సంపాదించిన అశ్మిత్ ను మంత్రి అభినందించారు. నల్లగొండకే కాదు యావత్ తెలంగాణకు, దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చేలా కష్టపడి చదివి,ప్రయోజకుడు కావాలని ఆశీర్వదించారు.

అశ్మిత్ తల్లి దండ్రులు యరమాద జగదీష్ రెడ్డి శ్రీలత లకు శుభాకాంక్షలు తెలిపారు. అశ్మిత్ తండ్రి జగదీష్ రెడ్డి ఎవెర్జెంట్ టెక్నాలజిస్ అమెరికా హెడ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తన తండ్రిని ఆదర్శంగా తీసుకుని ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, అస్మిత్ కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు ఆల్ ది బెస్ట్ చెప్పారు

# SIR మండల ప్రవాస్ అభియాన్‌లో భాగంగా భద్రాచలంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి 24 గంటల పర్యటన



**భద్రాచలం వుదయం ప్రతినిధి**

తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన SIR మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోమవారం భద్రాచలం మండలంలో 24 గంటల పాటు విస్తృత పర్యటన నిర్వహించారు. పార్టీ సంస్థాగత బలోపేతం, SIR కార్యక్రమం అమలు తీరును క్షేత్రస్థాయిలో సమీక్షించడం, నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ పర్యటన కొనసాగింది.పర్యటనలో భాగంగా ఆయన భద్రాచలం పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను నేరుగా పరిశీలించారు. బూత్ స్థాయిలో పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలు, బాధ్యులతో సమావేశమై SIR కార్యక్రమం అమలు విధానం, నమోదులో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రజల స్పందన, అధికారుల సహకారం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి బూత్‌లో నమోదైన పురోగతిని పరిశీలిస్తూ, లక్ష్యానికి అనుగుణంగా మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా భద్రాచలం పట్టణంలోని 145, 148, 160, 161, 165, 167, 172, 173, 174 పోలింగ్ బూత్‌లను సందర్శించిన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయా బూత్‌ల బూత్ లెవల్ అధికారులను (BLOలు) కలిసి SIR నమోదు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఇప్పటివరకు నమోదైన దరఖాస్తుల సంఖ్య, నమోదు శాతం, సాంకేతిక సమస్యలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో చర్చించారు. అవసరమైన చోట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మార్వో వై. రవికుమార్ను కలిసి మండలంలో జరుగుతున్న SIR కార్యక్రమంపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నమోదు ప్రక్రియ పురోగతి, ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, గ్రామాల వారీగా నమోదు పరిస్థితులు వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమం పారదర్శకంగా, వేగంగా పూర్తయ్యేలా పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని, ప్రతి బూత్‌ను బలోపేతం చేయడం ద్వారా పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకత్వం సూచించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నిర్మాణమే కీలకమని, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేస్తే భవిష్యత్తులో పార్టీ మరింత బలపడుతుందని అన్నారు.SIR కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించడం అత్యంత అవసరమని ఆయన తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు నమోదు ప్రక్రియపై ఎవరూ నమోదు ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని కార్యకర్తలకు సూచించారు. నమోదు సమయంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పార్టీ శ్రేణులు ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం SIR కన్వీనర్ కుంజా సంతోష్, బీజేపీ నాయకులు కుంజా ధర్మా, ములిశెట్టి రాంమోహన్ రావు, నిడదవోలు నాగబాబు, ఆవుల సుబ్బారావు, బోడ సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, పీసీ కేశవ్, ములిశెట్టి నిఖిల్, అన్నెం హరీష్, అన్నెం సాయి లక్ష్మణ్, జీవా, రామాచారి, షేర్ శ్రీను, పానీపూరి శ్రీను తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కోదాడలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, జూలై 27(వుదయం)**

కోదాడ పట్టణంలో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూజీడీ పనుల నాణ్యత, పురోగతి, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు, పనుల వేగవంతంపై అధికారులతో చర్చించారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల అమలులో పారదర్శకత పాటించాలని, తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాలల్లో కౌన్సిలింగ్ ద్వారా సీట్ల భర్తీ



**మెరిట్ ఆధారంగా బాలబాలికలకు ప్రవేశాలు – ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి**

**భద్రాచలం, జూలై 27 (వుదయం ప్రతినిధి):**

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం సోమవారం కౌన్సిలింగ్ ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించినట్లు ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి తెలిపారు.భద్రాచలం పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో జరిగిన కౌన్సిలింగ్‌ను ఆమె స్వయంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ కౌన్సిలింగ్‌లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలల్లో మొత్తం 336 ఖాళీ సీట్లు ఉన్నాయని తెలిపారు. వాటిలో 94 మంది బాలురు, 247 మంది బాలికలకు ఎంట్రెన్స్ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా నియోజకవర్గాల వారీగా ఖాళీలు ఉన్న పాఠశాలలకు కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించేలా ఈ ప్రక్రియను నిర్వహించినట్లు చెప్పారు. కౌన్సిలింగ్‌కు హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఆమె ప్రత్యేకంగా పాఠశాలల్లో ప్ర మంచి అవకాశమని, ఎక్కడ సీటు కేటాయించినా అక్కడే తప్పనిసరిగా చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని సూచించారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, దుస్తులు వంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలు గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని, ఈ విద్యాసంస్థల ద్వారా అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యలో, పోటీ పరీక్షల్లో విశేష ఫలితాలు సాధిస్తున్నారని ఆమె తెలిపారు. కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, క్రమబద్ధంగా పూర్తయిందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు మాధవీలత, చైతన్య, హరికృష్ణ, భద్రయ్యతో పాటు గురుకుల సిబ్బంది, అధికారులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశం**

**సూర్యాపేట, జులై 27 : వుదయం ప్రతినిధి**

ప్రజల సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత* ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆన్‌లైన్ నమోదు తప్పనిసరిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. "పాత ప్రజావాణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. కొత్త దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలి" అని ఆదేశించారు.రాష్ట్ర దరఖాస్తులు అందజేతఈ వారం ప్రజావాణిలో మొత్తం 98 దరఖాస్తులు అందాయి. వాటిలో భూసమస్యలు 60 డిడబ్ల్యూఓ 11 డిపిఓ 6 డిఎంహెచ్ఓ 5 ఇతర శాఖలు 16 ఉన్నాయి. అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల వారీగా పంపించినట్లు కలెక్టర్ తెలిపారు."స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి" అని అధికారులను ఆ దే శిం చా రు . పా ల్గొ న్న వా రు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జెడ్పి సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్ఓ వెంకటరమణ, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జానకి సదనం గది నిర్మాణానికి రూ.12 లక్షల మహా విరాళం.. భద్రాద్రి శ్రీరాముడికి విజయవాడ భక్తుడి కానుక



భద్రాచలం వుదయం ప్రతినిధి

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవక్షేత్రంగా వెలుగొందుతోంది. శ్రీ సీతారాముల కల్యాణ మహిమను విశ్వసిస్తూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు భద్రాద్రికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. తమకు కలిగిన సంతోషాలను, విజయాలను, కుటుంబ శ్రేయస్సును శ్రీరామచంద్రుడి కృపగా భావించే అనేక మంది భక్తులు దేవస్థాన అభివృద్ధికి ఉదారంగా విరాళాలు అందిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగరం, భారతి నగర్‌కు చెందిన ప్రముఖ భక్తులు శ్రీ నరసింహారావు గారు సోమవారం భద్రాచలం విచ్చేసి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఆగమశాస్త్ర సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం దేవస్థానంలోని జానకి సదనంలో ఒక గది నిర్మాణం కోసం రూ.12,00,000 (పన్నెండు లక్షలు) విరాళాన్ని దేవస్థానానికి సమర్పించారు.

జానకి సదనం యాత్రికులకు వసతి కల్పించే ప్రధాన భవనాలలో ఒకటిగా ఉండటంతో, దాని విస్తరణలో భాగంగా కొత్త గదుల నిర్మాణానికి భక్తుల సహకారాన్ని దేవస్థానం స్వీకరిస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీ నరసింహారావు గారు అందించిన విరాళం యాత్రికులకు మరింత మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు ఉపయోగపడనుంది. దేవస్థాన అధికారులు దాత సమర్పించిన విరాళాన్ని అధికారికంగా స్వీకరించి రశీదు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భక్తులు అందిస్తున్న విరాళాల వల్ల దేవస్థానంలో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వసతి గదుల నిర్మాణం, ఆధునిక సదుపాయాల ఏర్పాటు, పరిశుభ్రత, తాగునీటి వసతి, విద్యుత్, భద్రతా చర్యల బలోపేతం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.భద్రాచలానికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వస్తుండగా, పండుగలు, శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి, కార్తీకమాసం వంటి ప్రత్యేక సందర్భాల్లో ఈ సంఖ్య లక్షల్లోకి చేరుతుంది. అలాంటి సమయంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వసతి సౌకర్యాలను విస్తరించేందుకు దేవస్థానం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. అందులో భాగంగానే జానకి సదనం అభివృద్ధికి విరాళాల ద్వారా గదుల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోంది.శ్రీ నరసింహారావు గారు మాట్లాడుతూ, భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామివారి అనుగ్రహంతో తమ కుటుంబం సుఖశాంతులతో ఉందని, స్వామివారిపై ఉన్న అపార భక్తితోనే ఈ సేవ చేయాలని సంకల్పించామని తెలిపారు. యాత్రికులకు ఉపయోగపడే శాశ్వత సేవలో భాగస్వాములు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా దేవస్థాన సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించారు.అనంతరం దేవస్థాన వేదపండితులు దాత కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం అందించి, అందిస్తున్న విరాళాలు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, వారి ఆధ్యాత్మిక అనుబంధానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. శ్రీ నరసింహారావు గారు అందించిన రూ.12 లక్షల విరాళం కూడా అదే సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. యాత్రికులకు శాశ్వతంగా ఉపయోగపడే గది నిర్మాణానికి చేసిన ఈ ఉదార సహకారం భవిష్యత్తు తరాలకు కూడా గుర్తుండిపోయే సేవగా నిలవనుంది.

# సెర్ప్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి: కలెక్టర్‌కు ఐకేపీ వివోఏల వినతి

**రూ. 26,000 వేతనం ఇవ్వాలి**
**10 లక్షల బీమా, ఆరోగ్య బీమా వర్తింపజేయాలి**
**సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఉద్యోగుల సంఘం**

**సిద్దిపేట, జూలై 27 (వుదయం బ్యూరో)**




రాష్ట్ర యూనియన్‌తో సెర్ప్ సీఈఓ జరిపిన చర్చలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఐకేపీ వివోఏలకు నెలకు రూ. 26,000 వేతనం అందించాలని తెలంగాణ ఐకేపీ వివోఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం రోజున సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు సంఘ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గడిచిన 25 సంవత్సరాలుగా గ్రామస్థాయిలో రాత్రింబవళ్లు శ్రమిస్తూ, ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో తాము కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ, ప్రభుత్వాలు మారుతున్నా తమ సమస్యలు మాత్రం తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రూ. 18,000 వేతనం ఇస్తామని చెప్పినప్పటికీ, గత రెండేళ్ల కాలంలో 3 బడ్జెట్ సమావేశాలు ముగిసినా వేతన పెంపునకు రూపాయి కేటాయించలేదని విమర్శించారు. పైగా కొత్త పథకాలు తెస్తూ పనిభారాన్ని తీవ్రంగా పెంచుతున్నారని వాపోయారు. రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సెర్ప్ సీఈఓ జరిపిన చర్చల్లో ఇచ్చిన హామీలకు సంబంధించి రాతపూర్వక సర్క్యులర్ జీవో విడుదల చేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి,సమస్యల పరిష్కారానికి తక్షణమే ప్రభుత్వం స్పందించి, హామీలను రాతపూర్వకంగా జీవో రూపంలో అమలు చేయకపోతే వివోఏల పక్షాన పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నేతలు స్పష్టం చేశారు.ప్రధాన డిమాండ్లు: * ఐకేపీ వివోఏ ఉద్యోగులకు నెలకు రూ. 26,000/ వేతనం చెల్లించాలి. * గ్రామ సంఘం నుండి వేతనాలను వివోఏల **వ్యక్తిగత ఖాతాల్లో నేరుగా జమ చేయాలి. * వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి. * ప్రతీ వివోఏ కుటుంబానికి రూ. 10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా వర్తింపజేయాలి.

* ప్రతి వివోఏకు ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించడంతో పాటు అదనపు పనిభారాన్ని తగ్గించాలి. * ఆదాయం లేని గ్రామ సంఘాలకు రూ. 20 లక్షల స్పెషల్ ఫండ్ కేటాయించాలి. * ప్రతి బుధవారం నిర్వహిస్తున్న సమీక్షా సమావేశాలను తొలగించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి బానర్సయ్య, జిల్లా నాయకులు యమున, నిఖిత, మల్లేశం, సుమలత, బిక్షపతి రెడ్డి, శివదాస్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, సరళ, సరిత, అరుణ, విజయ, వినోద, రాజు, మమత, మంగమ్మ, శ్రీనివాస్, మన్నె లక్ష్మి, లావణ్య, జ్యోతి, ఎల్ల స్వామి, శోభ రాణి, బాబు, పుష్ప, శంకర్, రాములు, లక్ష్మణ్, హారికతో పాటు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాల నివారణే*లక్ష్యం..108 సిబ్బందికి* అధునాతన* అత్యవసర వైద్య సేవలపైశిక్షణ*



**ప్రోగ్రాం మేనేజర్ సంపత్ కుమార్***
**: మెదక్ జిల్లా జులై 27 అల్లాదుర్గం (వుదయం ప్రతినిధి)**

జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ మెదక్ ఉమ్మడి జిల్లాలో 108 సేవలు ప్రభుత్వ సహకారం తో పనిచేస్తున్నాయని జిల్లాలో ప్రోగ్రాం మేనేజర్ బోయిని సంపత్ కుమార్ తెలిపారు. మెదక్ జిల్లాలో 20, సిద్దిపేట జిల్లాలో 26 మరియు సంగారెడ్డి జిల్లాలో 28 అంబులెన్సు లు ఉన్నాయని, మొతంగా ఉమ్మడి జిల్లాల్లో 74 108 అంబులెన్సు లు నిరంతరమ్ ప్రజలకు సేవాలాందిస్తున్నాయని తెలిపారు. మొతంగా ఉమ్మడి జిల్లాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ 170 మరియు అంబులెన్సు పైలట్స్ 170 మంది ఉన్నారని తెలిపారు. సిబ్బందికి ప్రతి ఆరు నెలలకి ఒకసారి వైద్య సేవలపట్ల మరియు రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 6 రోజులు శిక్షణ తరగతులను నిర్వహించి అంబులెన్సు సిబ్బంది యొక్క నైపుణ్యత ను మెరుగుపరిచేలా చర్యలను తీసుకుంటామని తెలిపారు.ట్రైనర్ శ్రీ అరుణ్ కుమార్ గారు విచ్చేసి సిబ్బందికి శిక్షణన తరగతులను నిరావహించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లాలో ప్రోగ్రామ్ మేనాజర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా మాతా శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలి మరియు రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 108 వాహనాల ద్వారా వైద్య సేవలు అందించే క్రమంలో ఆసుపత్రులకు తరలించే సందర్భాల్లో గర్భిణులు ప్రసవించే అవకాశం ఉందని అలాంటి సమయంలో మాతా శిశు మరణాలు జరగకుండా 108 వాహనాల టెక్నీషియన్లు అప్రమత్తంగా ఉండాలని శిక్షకులు అన్నారు. 108 సిబ్బందికి అధునాతన అత్యవసర వైద్య సహాయ పద్ధతులపై శిక్షణ, గర్భిణీలకు మరియు క్షతగాత్రులకు వారి ఇంటి నుండి ఆసుపత్రికి తరలించే క్రమంలో ఎలా వ్యవహరించాలి అన్న వైద్య పద్ధతులపై శిక్షణ, సిబ్బంది అప్రమత్తత, మెలకువలు మాతా శిశు మరణాల రేటును తగ్గిస్తాయి అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అధునాతన పద్ధతిలో శిక్షణ పొందాల్సి ఉందన్నారు. మాతా శిశు మరణాల రేటు తగ్గించటమే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# డీఏపీ కోసం రైతుల పడిగాపులు

**- అధిక ధరలతో ఎరువుల విక్రయాలపై ఆగ్రహం**
**- నిర్ణీత ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు**
**- వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి**

**వుదయం, చిన్నకోడూరు**



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలో రైతులకు డీఏపీ ఎరువుల కొరత తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. డీఏపీ బస్తాలు అందుబాటులో లేకపోవడంతో పాటు, కొన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో నిర్ణీత ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. బిల్లులో ఒక ధర నమోదు చేసి, అదనంగా నగదు వసూలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డీఏపీ బస్తా ధర రూ.1,350 ఉండగా రూ.1,800 నుంచి రూ.1,900 వరకు, యూరియా బస్తా ధర రూ.266 ఉండగా రూ.300 నుంచి రూ.320 వరకు వసూలు చేస్తున్నారని రైతులు తెలిపారు. అధిక ధర చెల్లించకపోతే లేదా ఇతర కాంప్లెక్స్ ఎరువులు కొనుగోలు చేయకపోతే డీఏపీ స్టాక్ లేదని చెప్పి తిరస్కరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం డిజిటల్ విధానంలో ఎరువుల పంపిణీ చేపట్టినా, ఓటీపీ సమస్యలు రైతులకు ఇబ్బందిగా మారాయని, దీనిని కొందరు దుకాణదారులు అవకాశంగా మార్చుకుని అధిక ధరలు వసూలు చేస్తున్నారని రైతులు పేర్కొన్నారు. ఎరువులు దొరకవన్న భయంతో దుకాణదారులు చెప్పినంత మొత్తం చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.రైతుల సమస్యలను రాజకీయ నాయకులు కేవలం ప్రకటనలకే పరిమితం చేస్తున్నారని, అధికారులకు ఫోన్ చేయడం మినహా సమస్యపరిష్కారానికి చర్యలు కనిపించడం లేదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి, నిర్ణీత ధరలకే ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని, డీఏపీ కొరతను నివారించి రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని రైతులు కోరుతున్నారు.

## ఎస్ ఐ ఆర్ 100%పూర్తి చేసినందుకు అభినందించిన తాసిల్దార్



**వెల్దండ 27 జూలై (వు దయం )**

ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా సమగ్ర సర్వే లో 100% ఓటర్ సమగ్ర సర్వే పూర్తి చేసిన సందర్భంగా బిఎల్ఓ అలివేల సూపర్వైజర్ రమేష్ యాదవ్ జి పి ఓ సిద్ధప్ప ముగ్గురిని తాసిల్దార్ కార్తీక్ కుమార్ శాలువాలు కప్పి సన్మానం చేసి అభినందించారు వీరిని స్ఫూర్తిగా తీసుకొని మండలంలోని అన్ని గ్రామాలు త్వరగా సమగ్ర సర్వేను పూర్తిచేసి ఓటర్ లిస్టులో ముందంజలో ఉండాలని సూచించారు

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో ప్రమోషన్ పొందిన అధికారులకు సీపీ రష్మీ పెరుమాళ్ అభినందనలు



**సిద్దిపేట, జూలై 27 (వుదయం బ్యూరో)**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదోన్నతి (ప్రమోషన్) పొందిన అధికారులను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ సోమవారం కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వారి వివరాలు: హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ సాయిలు, ఎస్. శ్రీనివాస్, వి. మురళి, కె. మల్లేశం, మరియు బదిలీపై సిద్ధిపేట జిల్లాకు వచ్చిన ఎన్. తిరుమల బాబు. ఏఎస్ఐ నుండి ఎస్ఐ గా జి. రామ్ రెడ్డి, పి.సత్యనారాయణ రెడ్డి.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ"పోలీస్ శాఖలో పదోన్నతులు హోదాతో పాటు మరింత బాధ్యతను పెంచుతాయి. ప్రమోషన్ పొందిన అధికారులు రెట్టింపు ఉత్సాహంతో, ప్రజా సేవే పరమావధిగా విధులు నిర్వహించాలి. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయి. పెరిగిన బాధ్యతలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకంగా జవాబుదారీతనంతో సేవలు అందించాలి అని దిశానిర్దేశం చేశారు.

# అల్ట్రా రన్‌లో అదరగొట్టిన సిద్దిపేట రన్నర్ నునిగాని రాజు




**- పుణే–బారామతి 100 కి.మీ పరుగులో ఘన విజయం**
**- శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే సునీల్ శెట్టి**
**- హర్షం వ్యక్తం చేస్తున్న రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు, స్నేహితులు**

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**

సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నునిగాని రాజు మహారాష్ట్రలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక పుణే–బారామతి 100 కిలోమీటర్ల అల్ట్రా రన్‌ను విజయవంతంగా పూర్తి చేసి విశేష ప్రతిభ కనబరిచారు. అత్యంత కఠినమైన ఎండ్యూరెన్స్ పోటీల్లో ఒకటిగా పేరుగాంచిన ఈ అల్ట్రా రన్‌ను పూర్తి చేయడం ద్వారా సిద్దిపేట జిల్లాకు కీర్తి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పూణే ఎమ్మెల్యే సునీల్ శెట్టి రాజును అభినందించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. విజయం అనంతరం నునిగాని రాజు మాట్లాడుతూ, ఈ ఘనత తన ఒక్కరిదే కాదని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహ రన్నర్లు, శ్రేయోభిలాషులు అందించిన ప్రోత్సాహం, సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. ప్రతి కిలోమీటర్ తన సహనాన్ని పరీక్షించగా, ప్రతి అడుగు తనలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అల్ట్రా రన్నింగ్ పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి సిద్దిపేట జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు. నునిగాని రాజు సాధించిన ఈ ఘనత పట్ల క్రీడాభిమానులు, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలే రైతు భవిష్యత్తు

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**
**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**
**వంగూరులో మూడు రోజుల విత్తన మేళా ప్రారంభం**
**29వ తేదీ వరకు రైతులకు అవగాహన**

**వంగూరు/ నాగర్ కర్నూల్, జులై 27 (వుదయం ప్రతినిధి):**








రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు వంగూరు రైతు వేదికలో సోమవారం మూడు రోజుల విత్తన మేళా ప్రారంభమైంది.

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మేళాను ప్రారంభించి వివిధ స్టాళ్లను సందర్శించారు. కెవికె,వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తన కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లలోని ధృవీకరించిన విత్తనాలు, ఆయిల్ పామ్ నారులను పరిశీలించారు.

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందిస్తున్నామని తెలిపారు. విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకుని నిపుణుల సూచనల మేరకు సాగు చేస్తే మెరుగైన దిగుబడులు, ఆదాయం పెరుగుతుందని సూచించారు.జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ రైతు విజయానికి నాణ్యమైన విత్తనం మొదటి మెట్టని అన్నారు. ధృవీకరించిన విత్తనాలను మాత్రమే గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాల నుంచి కొనుగోలు చేయాలని కోరారు. విత్తనాలు కొనేటప్పుడు బిల్లు తీసుకోవాలని, ప్యాకెట్‌పై లాట్ నంబర్, మొలక శాతం, గడువు తేదీ పరిశీలించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో అధిక లాభం ఇచ్చే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని, శాస్త్రీయ విధానాలతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.మేళాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు విత్తన శుద్ధి, నిల్వ, సూక్ష్మ పోషకాలు, సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ మేళా ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుంది.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



**వెల్దండ**
**జూలై 27 (వు దయం)**

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి కలంగా నివాళులర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి. మోతిలాల్ నాయక్. డిసిసి కార్యదర్శి. బాణావత్ శంకర్ నాయక్. జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు పుల్లయ్య . తలారి జంగయ్య తిరుపతిరెడ్డి. రషీద్ మాజీ సర్పంచ్ భక్యా నాయక్. సర్పంచులు. కేష్య నాయక్. సుధీర్ నాయక్. ఈదులపల్లి శ్రీనివాస్. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అబ్దుల్ కలాం కు ఏబీవీపీ ఘన నివాళి

**నారాయణపేట టౌన్**
**జూలై 27 (వుదయం ప్రతినిధి)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో సోమ వారం మాజీ రాష్ట్రపతి ఏ పి జే అబ్దుల్ కలాం కు ఘనంగా నివాళి అర్పించా రు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వం చేపట్టి ఎబివిపి నూతన కమిటీని ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎబివిపి నాయకుడు ఇంతియాజ్ మాట్లాడుతూ ఏ.పీ.జే అబ్దుల్ కలామ్ ఈ దేశానికి ఎంతో గౌరవాన్ని తెచ్చిన వ్యక్తిలో ఈయన ఒకరు అని ఈయనను మిసైల్ నిలుస్తున్నారన్నారు. విద్యార్థులందరూ కూడా ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలకు ఎలా చేరుకోవాలి నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ కళాశాల అధ్యక్షులు తరుణ్, రోహిత్, అభి, లక్ష్మీ కాంత్ రెడ్డి, చరణ్, సంతోష్,కార్యకర్తలు,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయపోల్ లో మూడు రోజుల విత్తన మేళా ప్రారంభం

**- దౌల్తాబాద్, జూలై 28 (వుదయం):**



ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సరైన పంటలను ఎంపిక చేసుకుని సాగు చేపట్టేందుకు రాయపోల్ రైతు వేదికలో మూడు రోజులపాటు విత్తన మేళాను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్ తెలిపారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ కాలంలో అధిక దిగుబడినిచ్చే, వాతావరణ మార్పులను తట్టుకునే పంటల నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు తమ భూసారం, వర్షపాతం పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని శాస్త్రీయ పద్ధతిలో విత్తనాలను ఎంపిక చేసుకుని సాగు చేపట్టాలని సూచించారు. విత్తన మేళాలో వివిధ రకాల నాణ్యమైన విత్తనాలతో పాటు పంటల సాగు విధానాలు, సమగ్ర పంట యాజమాన్యం, తెగుళ్లు–చీడపీడల నివారణ, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సాంకేతిక సూచనలు అందజేస్తారని తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ అధికారుల సలహాలు పాటిస్తే పంటల నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. బుధవారం వరకు కొనసాగే ఈ విత్తన మేళాను మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకుని అవసరమైన విత్తనాలు, సాంకేతిక సలహాలను పొందాలని ఏవో ఆర్. నరేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 29న హంద్రీకే జగలింగేశ్వర స్వామికి పాదుకపూజ తులాభారం



**నారాయణపేట టౌన్**
**జూలై 27 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా సరిహద్దు ప్రాంతం కర్ణాటక రాష్ట్రం కలబురగి జిల్లా, సెడం తాలూకాలోని హంద్రికే, గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం హంద్రికే జగలింగేశ్వర స్వామికి ఈనెల 29నగురుపౌర్ణమిసందర్భంగా శ్రీ లింగప్ప తాతకి పాదుకా పూజా, తులాభారం నిర్వహిస్తున్నట్లు ఆలయ వారసులు ఆనంద్ కుమార్ పూజారి తెలిపారు. నారాయణపేట పట్టణ,పరిసర గ్రామాలలో ఉండే జగలింగేశ్వర స్వామి భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరిలి వచ్చి పాదుకా పూజ,తులాభరాన్ని కనులారా తిలకించి తాత కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.కార్యక్రమ తదనంతరం నిత్యాన్నదానం ఉంటుందని ఆలయ వారసులు ఆనంద్ కుమార్ పూజారి తెలిపారు.

# మత్తు పదార్థ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

**- సిద్ధిపేటలో 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' పోటీలు**
**- 250 మందికి పైగా ఉత్సాహభరితంగా పాల్గొన్న విద్యార్థులు**
**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**




కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ నిర్వహిస్తున్న 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్', 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట జిల్లాలో సోమవారం విపంచి కళానిలయంలో నిర్వహించిన అవగాహన పోటీలు ఉత్సాహంగా జరిగాయి. "నో టు డ్రగ్స్.. యెస్ టు లైఫ్" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.జూలై 22 నుంచి 27 వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సంగీతం, జానపద గీతాలు, నృత్యం, నుక్కడ్ నాటక్, మైమ్, చిత్రలేఖనం, డిబేట్, షార్ట్ ఫిలిం తదితర ఎనిమిది విభాగాల్లో పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మై భారత్ ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, మత్తు పదార్థాల రహిత వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి యువకుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమాల అధికారి కిరణ్ కుమార్ విజేతలకు అభినందనలు తెలిపారు.పెయింటింగ్ విభాగంలో హబిబా, స్లోగన్ రైటింగ్‌లో శ్రీహర్షిత, నాటక విభాగంలో వివేక్, డ్యాన్స్ విభాగంలో శ్రావణి బృందం, ఫోక్ సాంగ్స్‌లో నిస్సి, డిబేట్ మరియు స్పీచ్ విభాగంలో ఎన్. సాయి కిరణ్ విజేతలుగా నిలిచారు. మొత్తం 24 మంది విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయగా, వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో జ్యూరీ సభ్యులు నగేష్, శ్రీనివాస్ లక్ష్మణ్, విజయ్ కుమార్, రాజు గౌడ్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు జూలై 28 నుంచి ఆగస్టు 5 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆగస్టు 2న ప్రధానమంత్రి జాతీయ ప్రతిజ్ఞ కార్యక్రమం, ఆగస్టు 14న న్యూఢిల్లీలో జాతీయ నషా ముక్త్ యువజన సదస్సు జరగనున్నట్లు వెల్లడించారు.

# గీతం నృత్య స్టూడియోలను ప్రారంభించిన కళైమామణి నందిని రమణి

**పటాన్చెరు (వుదయం):**



ప్రముఖ భరతనాట్య కళాకారిణి, పండితురాలు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళైమామణి నందిని రమణి, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) లోని లలిత, ప్రదర్శన కళల విభాగం కొత్తగా స్థాపించిన నృత్య స్టూడియోను సోమవారం ప్రారంభించారు. ఈ అత్యాధునిక సౌకర్యాలు, కళా విద్యను బలోపేతం చేయడానికి, సృజనాత్మక అభ్యాసం, కళాత్మక నైపుణ్యం కోసం విద్యార్థులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడానికి గీతం నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.తొలుత ఆమె గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్ కార్యక్రమంలో 'నృత్యం, సంస్కృతి, సమాజం' అనే అంశంపై స్ఫూర్తిదాయక ఉపన్యాసం చేశారు. నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నృత్యం, సంస్కృతి, సమాజం మధ్య ఉన్న విడదీయరాని బంధాన్ని నందిని రమణి అనర్గళంగా వివరించారు. ప్రదర్శన కళలు భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో, అలాగే వ్యక్తిగత శీలాన్ని, సామూహిక గుర్తింపును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె నొక్కి చెప్పారు. ప్రఖ్యాత విదుషి టి. బాలసరస్వతితో తనకున్న అనుబంధానికి సంబంధించిన మధుర జ్ఞాపకాలను కూడా ఆమె పంచుకున్నారు. భారతదేశపు అత్యంత విశిష్టమైన శాస్త్రీయ నృత్య సంప్రదాయాలలో ఒకటైన దాని గురించి విద్యార్థులకు అరుదైన అంతర్దృష్టులను అందించారు.అలాగే పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ రచించిన బెహాగ్ రాగంలోని ఒక జావళి ఆకర్షణీయమైన ప్రదర్శనతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ జావళిని ఆమె బాలమ్మ (విదుషి టి.బాలసరస్వతి) వద్ద నేరుగా నేర్చుకున్నారు. ఆమె ప్రదర్శన, విద్యార్థులు, అధ్యాపకులకు ప్రఖ్యాత బాలసరస్వతి శైలి యొక్క ప్రామాణిక అనుభూతిని అందించడమే గాక, ఉత్సాహభరితమైన ప్రశంసలను అందుకుంది.నందిని రమణి విజ్ఞానదాయమైన సంభాషణకు లలిత, ప్రదర్శన కళల విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆమె పర్యటన, భారతదేశపు కాలాతీత శాస్త్రీయ నృత్య వారసత్వం పట్ల, సమకాలీన సమాజంలో దాని నిరంతర ప్రాముఖ్యత పట్ల విద్యార్థులలో లోతైన అవగాహనను పెంపొందించడానికి స్ఫూర్తినిచ్చిందని పేర్కొంది.

# అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం..



**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్చెరులో ఘనంగా మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు**
**పటాన్చెరు (వుదయం):**

అత్యంత సామాన్య కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి.. భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడంతో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్‌గా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రత్యేకంగా కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలోనే ఆయన కాంస్య విగ్రహాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలను తరిమికొట్టాల్సిన గురుతర బాధ్యత విద్యార్థి లోకంపైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, అశోక్, పృథ్వీరాజ్, వెంకటేష్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాతా... ఆలోచించు!

**గద్వాల**
**జూలై 27 (వుదయం బ్యూరో)**




రాబోయే కాలంలో ఎల్‌నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు తలెత్తే ముప్పు పొంచి ఉందని, ఈ వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతాంగం పంటల ఎంపికలో అత్యంత అప్రమత్తత వహించాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అధిక నీటి వినియోగంతో కూడుకున్న సాంప్రదాయ వరి సాగు జోలికి వెళ్లి నష్టపోకుండా, అందుబాటులో ఉన్న కొద్దిపాటి జలవనరులతోనే మెరుగైన లాభాలనిచ్చే ఆరుతడి పంటల వైపు మళ్లడమే ప్రస్తుత తరుణంలో రైతులకు శ్రీరామరక్ష అని పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 13 మండలాల పరిధిలోని రైతు వేదికల్లో సోమవారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో విత్తన మేళాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ధరూరు రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రధాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల నాణ్యమైన విత్తన ప్రదర్శన స్టాళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రైతులకు ఉచితంగా మొక్కజొన్న విత్తనాలను పంపిణీ చేశారు.సాగునీటి లోటును అధిగమించే వ్యూహాత్మక అడుగులు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు: నీటి నిల్వల క్షీణత: వర్షపాతంలో నమోదయ్యే తీవ్ర లోటుపాట్లు, జలాశయాల్లో రోజురోజుకూ అడుగంటిపోతున్న నీటి నిల్వల దృష్ట్యా రాబోయే కాలంలో సాగునీటి లభ్యత తీవ్ర అభద్రతకు గురయ్యే ప్రమాదముంది. ఆరుతడి పంటల ప్రాముఖ్యత: ఇటువంటి ప్రతికూల పరిస్థితుల్లో కంది, పెసర, మినుము, శనగ, జొన్న, సజ్జ, మొక్కజొన్న, వేరుశెనగ, నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ఎంతో శ్రేయస్కరం. ఇవి తక్కువ పెట్టుబడితో గరిష్ట దిగుబడులను అందించడమే కాకుండా మార్కెట్‌లో గిట్టుబాటు ధరను సాధించి పెడతాయి. ఉద్యానవన పంటలతో అదనపు ఆదాయం: కేవలం సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా పండ్ల తోటలు, కూరగాయల సాగు వైపు అడుగులు వేయాలి. దీని ద్వారా రైతులకు ఏడాది పొడవునా స్థిరమైన అదనపు రాబడి సమకూరుతుంది. ప్రభుత్వం అందిస్తున్న భారీ సబ్సిడీలను, ప్రోత్సాహక పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. శాస్త్రీయ పద్ధతులు: వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సాంకేతిక మార్గదర్శకత్వంలో నేల స్వభావానికి తగినట్లుగా శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు ఉపశమన చర్యలు ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం కూడా సమాయత్తం కావాలని ఎమ్మెల్యే ఆదేశించారు: ఉపాధి హామీ విస్తరణ: గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు, చిన్నకారు రైతులు వలసలు వెళ్లకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను విస్తృత స్థాయిలో చేపట్టాలి. పశుగ్రాసం & తాగునీరు: ఎండ తీవ్రత, వర్షాభావం వల్ల పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత తలెత్తకుండా ముందస్తుగా నిల్వలు సిద్ధం చేసుకోవాలి. జల సంరక్షణ పర్యావరణం: వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసే చర్యలు చేపట్టడంతో పాటు చెరువులు, కాలువలను పునరుద్ధరించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. అధికారుల సాంకేతిక సూచనలు స్వల్పకాలిక రకాలే మేలు (జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప): ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దీర్ఘకాలిక పంటల జోలికి వెళ్లడం ఎంతో ప్రమాదకరం. తక్కువ వ్యవధిలో చేతికొచ్చే స్వల్పకాలిక, ఆరుతడి విత్తన రకాలను ఎంచుకోవడమే రైతాంగానికి సురక్షితమైన మార్గం.ఆర్థిక భద్రతనిచ్చే ఉద్యాన రంగం (ఉద్యానవన శాఖ అధికారి రాజ్‌కుమార్):కూరగాయలు, పూలు, పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటే ప్రతికూల కాలంలోనూ ఆర్థిక స్థిరత్వం లభిస్తుంది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, ధరూరు సర్పంచ్ డి.ఆర్. విజయ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ పరిశోధనా స్థానాల శాస్త్రవేత్తలు మరియు గద్వాల నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ రైతాంగం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకుల కళాశాల ప్రిన్సిపల్ అవినీతి పై సమగ్ర విచారణ జరిపించాలి



**ప్రజావాణిలో ఎన్ ఎస్ యు ఐ, ఎస్ ఎఫ్ ఐ ఫిర్యాదు**
**నారాయణపేట**
**జూలై 27 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మరికల్ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. నాగమణి మాలపై ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా విద్యార్థి సంఘాల కమిటీల ఆధ్వర్యంలో సంయుక్తంగా కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు అన్వర్ సదాత్, ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ కరాటే బెల్ట్ పరీక్ష పేరుతో విద్యార్థుల నుంచి సుమారు రూ .2,50,000 లకు పైగా అక్రమంగా డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఈ ఆర్థిక అవినీతి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన ప్రిన్సిపాల్ బి. నాగమణి మాలను వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్ లోని ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.విద్యార్థుల నుంచి బలవంతంగా, అక్రమంగా డబ్బులు వసూలు చేయడం అత్యంత తీవ్రంగా ఖండనీయమని వారు పేర్కొన్నారు. ఈ అంశంపై ఎలాంటి ఒత్తిళ్లకు తలవంచకుండా నిష్పాక్షిక విచారణ జరిపించి, మోసపోయిన విద్యార్థులకు తక్షణమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# నీటి చుక్కనూ వృథా చేయొద్దు



**గద్వాల**
**జూలై 27 (వుదయం బ్యూరో్)**

నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో జిల్లాలో అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సంరక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం, మిషన్ భగీరథ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ సమీక్ష సమావేశం, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథక అవగాహన సమావేశాల్లో కలెక్టర్ మాట్లాడారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పోలీసు-శిశు సంక్షేమ శాఖలు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బాలల హక్కుల పరిరక్షణకు రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ నెల 29న ఎంపీడీవోల అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశాలు నిర్వహించి ఎల్‌నినో, జలసిరి, విద్య తదితర అంశాలపై సమీక్షించాలని సూచించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకంపై నిరుద్యోగ యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణతో పాటు స్టైఫండ్, ఇతర ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నందున అర్హులైన ప్రతి యువకుడు, యువతి ఈ అవకాశాన్ని వినియోగించు కునేలా అధికారులు ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పథకానికి సంబంధించిన గోడపత్రికలను జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు.సమావేశాల్లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, అదనపు ఎస్పీ శంకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్, డీడబ్ల్యూఓ సునంద, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, మిషన్ భగీరథ ఈఈ పరమేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు.

# భూదాన్ భూముల పరిరక్షణకు ప్రత్యేక డిజిటల్ రికార్డులు రూపొందించాలి

**తెలంగాణ సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్**
**కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత**
**నాగర్‌కర్నూల్,**
**జులై 27 (వుదయం ప్రతినిధి) :**



భూదాన్ భూములు అన్యాక్రాంతం, అక్రమాలకు గురవుతున్నందున వాటి పరిరక్షణ కోసం ప్రత్యేక డిజిటల్ రికార్డులను రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్ అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ డిమాండ్ చేశారు.సోమవారం నాడు జిల్లా కేంద్రంలోనిబాబు జగ్జీవన్ రావు భవనంలో జిల్లా సర్వోదయ మండల్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు హౌదేకర్ నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో 1.79 లక్షల ఎకరాల భూదాన్ భూములు ఉండగా వాటిలో కొన్ని అన్యాక్రాంతం, కబ్జాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు చెందాల్సిన భూములను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని భూదాన్ భూములను రక్షించేందుకు అన్ని జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆక్రమణలకు గురైన భూములను గుర్తించి బాధ్యులపై నోటీసులు ఇవ్వాలని, ఆ భూముల్లో "భూదాన్ భూమి" అని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. గిరిప్రసాద్ మాట్లాడుతూ...
దేశంలోనే మొదటిసారిగా భూములు దానంగా ఇచ్చిన ఘనత తెలంగాణదేనని తెలిపారు. వినోబా భావే 14 సంవత్సరాల పాదయాత్ర చేసి 47 లక్షల ఎకరాల భూమిని దానంగా సేకరించారని, ఇది రక్తరహిత విప్లవమని అన్నారు. భూదాన్ యజ్ఞ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ప్రతి మండల రెవెన్యూ అధికారి ఆధీనంలో భూదాన్ భూముల వివరాలు ఉండాలని సూచించారు. సమావేశంలో జిల్లా భూదాన్ బోర్డు పరిరక్షణ కమిటీ కన్వీనర్‌గా హౌదేకర్ నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి, జూపల్లి రాములు, ప్రవీణ, రాము యాదవ్, శివకుమార్, ం. వెంకట్వామి, కిషోర్, రాఘవ, బాదం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నార్లాపూర్ గ్రామంలో SIR ప్రక్రియను పరిశీలించిన బీజేపీ మెదక్ జిల్లా SIR ఇన్చార్జ్ రాగి రాములు..



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండలంలోని నార్లాపూర్ గ్రామంలో కొనసాగుతున్న SIR (Special Intensive Revision) కార్యక్రమాన్ని బిజెపి నాయకులు రాగి రాములు పరిశీలించారు. గ్రామంలో ఇప్పటికే 90 శాతం SIR ప్రక్రియ పూర్తికావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, మిగిలిన 10 శాతం ప్రక్రియను కూడా ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా BJYM మండల ఇన్చార్జ్, నార్లాపూర్ వార్డు సభ్యులు బోయిని ప్రణయ్ కుమార్ గ్రామంలో చేపట్టిన SIR కార్యక్రమం పురోగతిని రాగి రాములు వివరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు నీలం సంజీవులు శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు బోయిని హరీష్ నవీన్ మాజీ వార్డు సభ్యులు కూరాకుల పరుశరాములుకూరాకుల యాదగిరి హనుమాన్లు రోషన్ గ బెజమైన శ్రీనివాస్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి వృధాను అరికట్టండి.. ఆరుతడి పంటలను వేయండి

**- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**
**అక్బర్ పేట భూంపల్లి**
**జులై 27 (వుదయం)**

ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం ఉన్నందున రైతులు వరి సాగు ను తగ్గించి ఆరుతడి పంటలైన కూరగాయలు,పండ్ల తోటలు,ఆయిల్ పామ్ వంటివి సాగు చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.కోట్ల రూపాయలు ఖర్చు చేసి సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని, లీకేజీలు, నీటి వృధాను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండలంలోనిభూంపల్లి రైతు వేదికలో మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశాని"కి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్బర్ పేట భూంపల్లి మండలం ఏర్పడిన నాలుగేళ్లకు తొలిసారిగా ఈ సమాశేం ఏర్పాటు చేసున్నామని, ప్రతి 40 రోజులకు ఒకసారి మండల ప్రగతి పై సమీక్ష జీరాంజీ ద్వారా అమలవుతున్న స్కీం వాడుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఓవర్ లోడ్, కరెంట్ సమస్యలు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు ఎల్లప్పు డూ అప్రమత్తంగా ఉండాలని, మండలానికి వెయ్యి నూతన కరెంట్ పోల్ లను, ఏబి స్విచ్ లను బిగించాలన్నారు.అన్ని శాఖల అధికారులు మండలంలోని సర్పంచులను తప్పనిసరిగా కలుస్తూ మండల అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య మాట్లాడుతూ.. విబి జీరాంజీ ద్వారా చేపట్టనున్న పనులను సర్పంచ్లు, పంచాయతీ సెక్రెటరీలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,డీ పీ ఓ రవీందర్, డీఎల్ పీఓ చందన, ఎంపీడీవో సోమిరెడ్డి, తహశీల్దార్ బాలరాజు, ఏఎంసీ చైర్మన్ లు కొంగర రవి, బొమ్మెర సంయుక్త శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుమార్, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 2 లక్షల 50 వేల ఎల్ఓసిని అందజేసిన కాంగ్రెస్ నాయకులు...



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన చిట్యా రాజయ్య అతని కుమార్తె కొడుకు ఎనగంటి శివాన్ష్ ఆరోగ్య రీత్యా మెరుగైన వైద్యం కోసం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఎల్ ఓ సికి సహకరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందగోకుల్ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నసీరుద్దీన్, గ్రామ అధ్యక్షుడు మద్దికుంట శ్రీనివాస్, నాయకులు అనిల్ గౌడ్, మ్యాదరి నర్సింలు,కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థిని కి ఘన సన్మానం



**వెల్దండ జులై 27 (వు దయం)**

మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన భూత్కూరి విది నీట్ లో ఉత్తమ ఫలితం సాధించారు.
నీట్ విద్యార్థినీకి భుత్కూరి విది కు సోమవారం బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జూలూరి బాలస్వామి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించి 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్ , పరమేష్, అమర్ సింగ్, తానేశ్ యాదవ్ ఉన్నారు.

# కొత్త బూత్ ఏర్పాటు చేయాలని తాహసిల్దార్ కు వినతి...



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో బూత్ రేషనలైజేషన్ కోసం కొత్త బూత్ ఏర్పాటు చేయాలని సోమవారం బీజేపీ నాయకులు తాహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 1200 పై చిలుకు ఓట్లు ఉన్నాయి. ఓట్లు వేసేటప్పుడు ఒక బూతు వల్ల ఓటర్లు చాలా ఇబ్బంది గురవుతున్నారు. కావున వెంటనే నూతన బూత్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు,బిజెపి మండల ఇన్చార్జి సిద్ధరామరెడ్డి, తీగల శ్రీనివాస్ గౌడ్, చిమ్మనమైన శ్రీనివాస్, లు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పులిమామిడి నవీన్ గుప్తా?..

**ప్రజాభిప్రాయ సేకరణతో నిర్ణయం తీసుకున్న పార్టీ అధ్యక్ష వర్గం....**

**వుదయం న్యూస్**
**శివ్వంపేట జులై 27....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తాను నియమించే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న కాలంలో నవీన్ గుప్తా సతీమణి స్రవంతి సర్పంచ్ గా పనిచేసిన అందరికీ తెలిసిందే. కాలక్రమమైన యువ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా. 2017 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మానిక్ ఠాగూర్ నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ సమక్షంలో పులిమామిడి గుప్తా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. అప్పటినుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు శివ్వంపేట మండలంలో నవీన్ గుప్త ఆధ్వర్యంలో విజయవంతం అయ్యేవిధంగా కృషి చేస్తున్నారు. శివ్వంపేట మండలానికి కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరు వచ్చినా పులిమామిడి గుప్తా ఆధ్వర్యంలోని స్వాగతం పలుకుతున్నారు. టి పి జి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్. జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిన్ రెడ్డి. తదితర ముఖ్య నేతలు కూడా కూడా కాంగ్రెస్ పార్టీకి నవీన్ గుప్తా చేస్తున్న సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టామార్గం మండల పార్టీ అధ్యక్షులుగా నియమించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్. తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సువాసిని రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ కూడా పులిమామిడి నవీన్ గుప్తా .పేరును అధిష్టాన వర్గం వద్ద ఉంచినట్లు తెలుస్తుంది. టిపిసిసి ప్రధాన కార్యదర్శి. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డికి పులిమామిడి నవీన్ గుప్తా ముఖ్య అనుచరుడుగా ఉన్న విషయంఅందరికీ తెలిసింది. ఏది ఏమైనా శివ్వంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల వ్యవహారాలను దగ్గర ఉండి విజయవంతం చేస్తున్న పులిమామిడి నవీన్ గుప్తాను మండల పార్టీ అధ్యక్షులుగా నియమించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తద్వారా శివ్వంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవకాశం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు నాయకులు కార్యకర్తలు అంటున్నారు.

# కోదాడలో ఫ్యాన్సీ నంబర్ ప్లేట్ల పై ట్రాఫిక్ పోలీసుల కొరడా




**'BOSS' తదితర అక్షరాలతో ఉన్న ప్లేట్ల తొలగింపు.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు**

**కోదాడ,**
**జూలై 27(వుదయం)**

కోదాడ పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నంబర్ ప్లేట్లపై చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ ఎస్సై అంజి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో నంబర్లకు బదులుగా 'BOSS' తదితర ఫ్యాన్సీ అక్షరాలతో ఉన్న నంబర్ ప్లేట్లను గుర్తించి అక్కడికక్కడే తొలగించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.
ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై అంజి రెడ్డి మాట్లాడుతూ, ప్రతి వాహనానికి కేంద్ర మోటారు వాహనాల చట్టం ప్రకారం నిర్దేశించిన నమూనాలోనే నంబర్ ప్లేట్లు ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్లపై పేర్లు, హోదాలు లేదా ఫ్యాన్సీ అక్షరాలు ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కోహిర్ రైతువేదికలో విత్తన మేళా

**"తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి"**
**"వ్యవసాయ సంచాలకులు భిక్షపతి"**
**కోహీర్**
**జులై 27(వుదయం ప్రతినిధి )**



సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విత్తన మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ సంచాలకులు భిక్షపతి హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతులకు వివిధ రకాల నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులపై రైతులు అవగాహన పెంచుకోవాలని. పిలుపునిచ్చారు.ముఖ్యంగా 'ఎల్ నినో' ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో వర్షభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని.హెచ్చరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని. సూచించారు. తక్కువ కాలపరిమితి, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ దిగుబడినిచ్చే పంటలు వేయడం ద్వారా నష్టాల నుండి బయటపడవచ్చని తెలిపారు.సాంప్రదాయ పంటలకంటే ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన కోరారు.నీటి యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా లభ్యమయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు. రైతులకు అవసరమైన సలహాలు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పంట మార్పిడి పద్ధతులను ఆచరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విత్తన మేళా ఏర్పాటు ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలపై పూర్తి అవగాహన కల్పించారు.
విత్తన మేళాలో ప్రదర్శించిన వివిధ రకాల పంట విత్తనాలను రైతులు ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి , నవీన్. ఏ. ఇ ఓ లు .ప్రశాంత్. స్వాతి సవిత.సిబ్బంది, .
కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**12 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ సంగ్రామ్ సింగ్**
**పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలి**

**నాగర్ కర్నూల్,**
**జులై 27 (వుదయం ప్రతినిధి) :**




ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న "ప్రజావాణి" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ 12 ఫిర్యాదులను స్వీకరించారు.
జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి బాధితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వచ్చిన 12 ఫిర్యాదులలో 08 భూ సంబంధిత సమస్యలు, 04 తగు న్యాయం కోరుతూ ఉన్నాయి. ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విన్న ఎస్పీ సంగ్రామ్ సింగ్ వాటిని తక్షణమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ లకు ఫోన్ చేసి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి మూడో వ్యక్తి ప్రమేయం, పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజల సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించడమే తమ ప్రథమ లక్ష్యమని, పోలీసులు ప్రజలకు మరింత చేరువయ్యేలా, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే జిల్లా పోలీస్ శాఖ విధానమని స్పష్టం చేశారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించి, ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.

# రూ.21 కోట్ల భవనం... రోగుల ప్రాణాలతో చెలగాటం!

**అలంపూర్**
**జులై 27 (వుదయం కరస్పాండెంట్)**




ప్రజాధనం రూ.21 కోట్లు గుమ్మరించి నిర్మించిన ఆ నాలుగు గోడల భవనం చూస్తే అదో మోడల్ హాస్పిటల్! కానీ, ఆసుపత్రి అడుగు దాటి లోపలికి వెళ్తే దొరికేది మాత్రం ఆశాభంగం... ఎదురయ్యేది నరకం! "వైద్య రంగాన్ని పరుగులెత్తిస్తున్నాం... పేదలకు కార్పొరేట్ వైద్యం గుమ్మంలోకే తెస్తున్నాం" అంటూ పాలకులు గుప్పించే గొప్పలకు, అలంపూర్ చౌరస్తాలోని 100 పడకల ఏరియా ఆసుపత్రి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. రూ.కోట్లు తగలేసి కట్టిన కాంక్రీట్ ప్రాసాదాలు ఉన్నా... కనీసం నయం చేసేందుకు డాక్టరు ఉండడు, పరీక్షించేందుకు పరికరం పనిచేయదు!కోట్లు తగలేశారు... విద్యుత్తే మరచిపోయారు! లక్షల రూపాయలు వెచ్చించి ఎక్స్‌రే యంత్రాలు కొనుగోలు చేసి తెచ్చారు. కానీ, వాటిని నడిపించేందుకు కావలసిన కనీస విద్యుత్ లోడ్‌ను సత్వరం సమకూర్చడంలో యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. ఫలితంగా ఆ యంత్రాలు వాడకానికే నోచుకోక మూలనపడి తుప్పుపట్టిపోతున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో సక్రమమైన డ్రైనేజీ లేక నిలిచిన మురుగునీరు, కూలిపోయిన ప్రహరీ గోడ... పాలనా నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. రోగాలను నయం చేయాల్సిన వైద్యశాలయే, వ్యాధులు వ్యాప్తి చేసే కేంద్రంగా మారింది! స్పెషలిస్టులు లేరు... ప్రాణాలు గాల్లో దీపాలు! 100 పడకల ఆసుపత్రిగా బోర్డు తగిలించినా, అందుకనుగుణంగా స్పెషలిస్ట్ వైద్యులు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకాలు శూన్యం. అత్యవసర పరిస్థితిలో వచ్చిన రోగులకు ప్రథమ చికిత్స చేసే దిక్కు కూడా లేదు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కర్నూలు, గద్వాల, మహబూబ్‌నగర్ ఆసుపత్రులకు తరలించేలోపే... ఎందరో దారి మధ్యలోనే ప్రాణాలు వదులుతున్నారు.
చనిపోయినా ఆరని ఆవేదన... మూతపడిన మార్చురీ! బాధిత కుటుంబాలకు ఆఖరికి శవ పరీక్షల తిప్పలు కూడా తప్పడం లేదు. కోట్లు వెచ్చించి మార్చురీ భవనం కట్టినా... అందులో ఫ్రీజర్లు ఏర్పాటు చేయకపోవడం, నిర్వహణ సిబ్బందిని నియమించకపోవడంతో సేవలు స్తంభించిపోయాయి. వీల్‌చైర్లు, స్ట్రెచర్లు, నవజాత శిశువుల అత్యవసర రక్షణ పరికరాల ( ఎస్ ఎన్ సియు) లేమితో పసికందుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. మృత్యు నిలయంగా ఆసుపత్రి ముందు రహదారి! ప్రతినిత్యం వందలాది మంది రోగులు, గర్భిణులు, వృద్ధులు వచ్చే ఈ ఆసుపత్రి ఎదుట కనీసం బస్ స్టాప్ కూడా లేకపోవడం అధికారుల నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనం. వేగంగా వాహనాలు దూసుకొచ్చే జాతీయ రహదారి తరహా రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు కానీ, హెచ్చరిక బోర్డులు కానీ లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే బాధితులు రోడ్డు దాటడమే ఒక సాహసంగా మారింది. పన్నుల డబ్బులకు సమాధానమేది? ప్రజల కష్టార్జితం రూ. 21 కోట్ల పన్నుల డబ్బులను కాంక్రీట్ గోడలకు పరిమితం చేస్తారా? లేక ప్రాణాలు కాపాడే సజీవ వైద్య నిలయంగా మారుస్తారా? అని స్థానికులు పాలకులను నిలదీస్తున్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని, సిటీ స్కాన్, ఎం.ఆర్.ఐ 2D ఎకో యంత్రాలు, బ్లడ్ బ్యాంక్ సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని అలంపూర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కోహిర్ రైతువేదికలో విత్తన మేళా

**"తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి"**
**"వ్యవసాయ సంచాలకులు భిక్షపతి"**
**కోహీర్**
**జులై 27(వుదయం ప్రతినిధి )**

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విత్తన మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ సంచాలకులు భిక్షపతి హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతులకు వివిధ రకాల నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులపై రైతులు అవగాహన పెంచుకోవాలని. పిలుపునిచ్చారు.ముఖ్యంగా 'ఎల్ నినో' ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో వర్షభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని.హెచ్చరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని. సూచించారు. తక్కువ కాలపరిమితి, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ దిగుబడినిచ్చే పంటలు వేయడం ద్వారా నష్టాల నుండి బయటపడవచ్చని తెలిపారు.సాంప్రదాయ పంటలకంటే ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన కోరారు.నీటి యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా లభ్యమయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు. రైతులకు అవసరమైన సలహాలు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పంట మార్పిడి పద్ధతులను ఆచరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విత్తన మేళా ఏర్పాటు ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలపై పూర్తి అవగాహన కల్పించారు. విత్తన మేళాలో ప్రదర్శించిన వివిధ రకాల పంట విత్తనాలను రైతులు ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి , నవీన్. ఏ. ఇ ఓ లు .ప్రశాంత్. స్వాతి సవిత.సిబ్బంది, . కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం సహించం

**పెండింగ్‌కు తావులేకుండా సత్వర పరిష్కారం చూపాలి**
**అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశం – ప్రజావాణిలో 52 వినతులు స్వీకరణ**

**గద్వాల**
**జూలై 27 (వుదయం బ్యూరో)**



జిల్లా ప్రజావాణి, సీఎం ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి ఏమాత్రం తావివ్వొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ, ప్రతి వినతిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ వారంలో మొత్తం 52 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి, సీఎం ప్రజావాణికి వచ్చే ప్రతి ఆర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పూర్తిస్థాయిలో పరిష్కారం కాని ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌కు తావులేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యమని, ప్రతి ఫిర్యాదును సానుకూల దృక్పథంతో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**గోరక్ష అభియాన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం**
**సంగారెడ్డి వుదయం.**



గోవును జాతీయ జంతువుగా ప్రకటించడంతో పాటు గోసంతతిని పరిరక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గోరక్ష అభియాన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.స్వామీజీల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు గోమాతతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా సేకరించిన సుమారు 2 లక్షల సంతకాలతో కూడిన పత్రాలను పీడీఎఫ్ రూపంలో జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా గోరక్ష అభియాన్ నాయకులు సుభాష్ చంద్ర, షెరీన్ సింగ్, సోహన్ లాల్, మున్సిపల్ కౌన్సిలర్ కొండాపురం జగన్, దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకేరోజు అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. గోమాతను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గోసంతతి లేకుంటే దేశానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.వారు ప్రధానంగా ఈ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు:1. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి.2. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో గోరక్షణ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.3. గోశాలలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలి.4. గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు అవసరమైన సహకారం అందించాలి.తెలంగాణలో గోరక్షణ చట్టం ఉన్నప్పటికీ దాని అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వారు ఆరోపించారు. గోసంతతి పరిరక్షణకు చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రవిశంకర్, ద్వారకా రవి, పరమేష్, సునీల్, సాయి, సంతోష్ తదితర గోభక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంగూరులో ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాలకు స్థలం ఖరారు


**7.5 ఎకరాల్లో అన్ని శాఖలు ఒకే చోట**
**- కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలన**
**వంగూరు,**
**జులై 27 (వుదయం ప్రతినిధి):**



వంగూరు మండలంలో ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మండల ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలను ఒకే ప్రాంగణంలో అందించేందుకు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని 7.5 ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సోమవారం పరిశీలించారు. ప్రతిపాదిత స్థలంలో రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, వైద్యం, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. స్థల విస్తీర్ణం, సరిహద్దులు, రాకపోకల సౌకర్యాలు, మౌలిక వసతులపై అధికారులు నివేదిక ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు వేగంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకే ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్వే నంబర్లు, యాజమాన్య హక్కులు, సాంకేతిక వివరాలతో కూడిన నివేదికను వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలకు పరిపాలన రువవుతుందన్నారు. ఒకే చోట అన్ని శాఖలు ఉండటంతో ప్రజలకు సమయం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు KVN రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడే

**- మూడు రోజుల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు**
**దౌల్తాబాద్,**
**జూలై 28 (వుదయం):**



దేశ భవిష్యత్తు పాఠశాల తరగతి గదిలోనే నిర్మితమవుతుందని, ఆ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు అన్నారు. దౌల్తాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్‌గా పాల్గొన్న గజ్జెల కనకరాజు మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా విధానాలను నవీకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో కేవలం పాఠ్యాంశాలపై అవగాహన పెంచడమే కాకుండా, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించేలా బోధన సాగాలని సూచించారు.మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ అ చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి అభ్యాసంలో పురోగతి సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలని, విద్య అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు సర్దార్ హుస్సేన్, త్యాగరాజు, వేణుగోపాల్, గోపాల్‌తో పాటు మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.